నవతెలంగాణ

వరంగల్

1

సోమవారం జనవరి 20, 2025



సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. ఆదివారం వరంగల్ జిల్లా గీసుకొండ మండలం వంచనగిరి, ఊకల్ హావేలి గ్రామాల్లో, దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామం లో తెలం గాణ ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వేను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో సర్వే బందాల పనితీ రును తనిఖీ చేసి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను అందించేందుకు సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబ సభ్యుల వివరాలు, పథకాలకు అర్హత వంటి అంశాలను కలెక్టర్ సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేక మవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని, ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మన కర్తవ్యమని కలెక్టర్ అన్నారు. సర్వేలో జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డుల్లో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్‌పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దం ఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామసభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఓ రామ్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య తదితరులు ఉన్నారు.

నర్సంపేట : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు కావడానికి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామాన్ని కలెక్టర్ సత్య శారద సందర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేయడానికి అధికారులు నిబంధనలను అనుగుణంగా ఎంపిక చేయాలని ఆదేశించారు. ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న ఈ నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు చోటు చేసుకోకుండా ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కృష్ణయ్య, మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అధికారులు తాహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని బొక్కలగూడెం గ్రామంలో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎస్ఎల్ఐటీ అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో సుమారు రూ.2లక్షల రూపాయల వ్యయంతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు పాటిస్తూ పే బాక్ టు సొసైటీ అనే నినాదంతో కంపెనీ ఎస్ఎల్.ఐటీ అక్యులోర్ స్టాటిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం కంపెనీ ఎంప్లాయ్ గొప్ప ఆలోచనతో పల్లె ప్రజలకు సచ్ఛమైన మంచి నీరు అందించాలనేఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం కంపెనీ యాజమాన్యం ఎమ్మెల్యే నాగరాజును దిలీప్‌రాజ్‌ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థాన చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజీ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మైనార్టీ రాష్ట్ర నాయకులు చోటే బాయ్ వర్ధన్నపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కార్మికులు, వ్యాపారులు సమన్వయంతో ముందుకు సాగాలి

- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి
- నూతన వేతన సవరణ ఒప్పందం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కార్మికులు వ్యాపారులు ఒకరికొకరు సహకరించుకొని వ్యాపార అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలని చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గుమస్తా హమాలీ కార్మిక సంఘాల అభ్యర్థన మేరకు వరంగల్ వ్యవసాయ మార్కెట్, అనుబంధ దుకాణాలలో పరిశ్రమల్లో పని చేసే కార్మికులు వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ తో కుదుర్చుకున్న వేతన రేట్ల ఒప్పందం ముగియడంతో ఆదివారం రవీందర్‌రెడ్డి అధ్యక్షతన వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు సుదీర్ఘ చర్చల అనంతరం వినియోగదారుల ధరల సూచిని అనుసరించి పాత రేట్లపై వేతన సవరణ చేసి హెచ్చింపు చేసిన రేట్లు చెల్లించుటకు ఒప్పందం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు వారు పని చేసే సంస్థలను సొంత సంస్థలుగా భావించి యజమాన్యాలకు తోడ్పాటు అందిస్తూ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. యాజమాన్యాలు కూడా కార్మికులకు సవరించిన వేతనాలు, హమాలి కూలి రేట్లు చెల్లిస్తూ, ఇతర సౌకర్యాలు కల్పించి కార్మికుల సంక్షేమానికి సహకరించాలని కోరారు. కార్మికులకు యాజమాన్యాలకు మధ్య ఏదైనా వివాదం ఏర్పడితే వారు అట్టి సమస్యను చాంబర్ ఆఫ్ కామర్స్ దృష్టికి తీసుకువచ్చి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, చాంబర్ ఉపాధ్యక్షుడు మొగిలి చంద్రమౌళి, గౌరవ ప్రధాన కార్యదర్శి మాడూరి వేద ప్రకాష్, సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్, కోశాధికారి అల్లే సంపత్, కార్యవర్గ సభ్యులు వివిధ సెక్షన్ల ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం



అక్రమంగా గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం.. నాటుసారా నిర్మూలనకై బుధరావుపేట గ్రామంలో చేపట్టిన వాహన తనిఖీలలో నాజీతండా గ్రామానికి చెందిన భూక్యహుస్సేన్ తన ద్విచక్ర వాహనంపై నాటుసారా తరలిస్తున్నట్లు గుర్తించి 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి నాటుసారా తయారు చేయడం కానీ, సరఫరా చేయడం కానీ, సంబంధిత తయారీ సరుకులు నిల్వ ఉంచిన వారిపై కేసులో నమోదు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వారి వెంట సిబ్బంది నాగరాజు, దిలీప్‌తో పాటు పలువురు ఉన్నారు.

ఉమ్మడి వరంగల్‌లో



పతాకస్థాయికి భూ పోరాటాలు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సిపిఐ (ఎం) నాయకత్వంలో గత మూడేళ్ల కాలంలో భూ పోరాటం పతాకస్థాయికి చేరింది. ప్రభుత్వం, పోలీసుల నిర్బంధకాండను ఎదుర్కొని, కేసులను ఖాతర్ చేయకుండా గుడిసెవాసులు ధైర్యంగా ఈ పోరాటంలో ముందుకు సాగారు.పట్టాల సాధనకు మహిళలు నడుంబిగించారు. జాతీయస్థాయిలో మతోన్మాదంతో వచ్చే ముప్పును క్షేత్రస్థాయిలో ప్రజలకు పార్టీ నేతలు అవగాహన కల్పించారు. సిపిఐ (ఎం), ప్రజాసంఘాలు ఒకవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూనే మరోవైపు కూలీ పోరాటాలు, రైతుల హక్కులు, మహిళల రక్షణకు, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా, వైద్య రంగాల్లో మౌళిక వసతుల కల్పనకు, స్థానిక సమస్యలపై ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. 2022లో ప్రారంభమైన భూ పోరాటాలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున జరిగాయి. సర్కార్ నిర్బంధాన్ని ఎదుర్కొని కేసులకు వెరవక, ప్రైవేటు గూండాల దాడులకు సైతం ఎదురొడ్డి పట్టాల సాధనకు పోరాటంలో ముందుకు కదిలారు. ముఖ్యంగా వరంగల్‌లోని జక్కలొద్దిలో మహిళల పోరాటం రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు.



వరంగల్ జిల్లాలో ప్రధానంగా జరిగిన భూ పోరాటం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వరంగల్ నగరంలో బెస్తం చెరువు, జక్కలొద్ది, రాజీవ్‌గృహకల్ప, ఖిలా వరంగల్‌లో సుమారు 80ఎకరాల్లో 8వేల గుడిసెలు వేశారు. 2021 మే నెలలో బొందివాగు భూపోరాటంలో 400గుడిసెలు వేశారు. ఇండ్ల స్థలాల పోరాటంపై ప్రభుత్వం నిర్బంధకాండను ప్రయోగించింది. జక్కలొద్దిలో పోలీసులు ప్రైవేటు గూండాలను ప్రోత్సహించి దాడి చేయించారు. ఈ సంఘటనలో ఒకరికి తల పగలగా, చాలా మంది గుడిసెవాసులు గాయపడ్డారు. సుమారు 500మంది పోలీసులు దాడి చేసి బుల్‌డోజర్లతో గుడిసెలు కూల్చి వేశారు. అడ్డొచ్చిన వారిని తీవ్రంగా కొట్టారు. 600మందిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. నర్సంపేట, ఖిలా వరంగల్ మండల కేంద్రాల్లో ఇండ్ల స్థలాలు, ఇండ్లు, డబుల్ బెడ్రూం ఇండ్ల సమస్యలపై ఆందోళనలను నిర్వహించారు. జన చైతన్య యాత్ర ప్రారంభ సభ మార్చి 17, 2023న వరంగల్‌లో జరిగింది. ఈ సభలో సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొన్నారు.

హన్మకొండ జిల్లాలో గోపాలపురం, కోట చెరువు, పిఎఫ్ ఆఫీసు, చేపలకేంద్రం, రింగ్‌రోడ్డు, 964, కందులబండ, ఎల్కతుర్తి, ధర్మసాగర్, వెంకటాపురం కేంద్రాలలో భూ పోరాటాలు జరిగాయి. 2022, మేలో ప్రారంభమైన ఈ భూ పోరాటాల కేంద్రాలలో 8వేల మంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. ఈ పోరాటంపై ప్రభుత్వం నిర్బంధకాండను ప్రయోగించింది. గుడిసెలు కూల్చడం, కాల్చడం, ప్రైవేటు వ్యక్తులతో గొడవలు సృష్టించడం జరిగింది. వీటికి వ్యతిరేకంగా ఆందోళన, పోరాటాలను పార్టీ నిర్వహించింది. ఈ క్రమంలో 28మంది నాయకులపై కేసులు బనాయించి బైండోవర్ చేశారు. ఎల్కతుర్తిలో సామూహిక గృహ ప్రవేశాలు చేసి బహిరంగసభను నిర్వహించారు. ఈ పోరాటాలను ఐద్వా ఆలిండియా ప్రధాన కార్యదర్శి మరియం దావలే సందర్శించారు. కందులబండ భూ పోరాట కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఇండ్లు కూల్చి గొడవలు చేశారు. ల్యాండ్ పూలింగ్ చట్టానికి వ్యతిరేకంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. న్యూశాయంపేటలో భూములు కోల్పోయిన దళితులు 42మందికి దళితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని రాస్తారోకో చేశారు. జ్యోతిబసునగర్ 1,2లలో గుడిసెవాసులకు ఇండ్ల పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కాజీపేట మండలం ఎంఎస్ నగర్ గుడిసెవాసులు 15 ఏండ్లుగా దేవాదాయ శాఖ భూమిలో పార్టీ ఆధ్వర్యంలో ఇండ్లను నిర్మించుకొని జీవిస్తుంటే, ఆ శాఖ రెండిండ్లను కూల్చి వేసింది. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో 2వేల గుడిసెలు వేసి పోరాటం చేయగా ఆ భూములను రెవెన్యూ భూములుగా ప్రకటించారు. సీపీఐ(ఎం) నాయకులపై కేసులు బనాయించారు.

నిర్బంధాలు, కేసులను ప్రతిఘటించిన గుడిసెవాసులు

పట్టాల సాధనకు నడుంబిగించిన మహిళలు

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పాపయ్య ఎర్రచెరువు వద్ద 5,025మంది నిరుపేదలు 40ఎకరాల్లో గుడిసెలు వేసుకున్నారు. పలిమెల మండలం కిష్టంపాడులో 500మంది పేదలు గుడిసెలు వేసుకున్నారు. సుమారు 100ఎకరాల భూమిలో ఈ పోరాటం సాగుతుంది. మహాముత్తారం కనుకునూరులో 20ఎకరాలలో 100కుటుంబాలు గుడిసెలు వేసుకున్నాయి. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో 570 మంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. వాజేడులో వెయ్యి మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని పట్టాల కోసం పోరాటం చేస్తున్నారు. జనగామ జిల్లా పసరమడ్లలో 7ఎకరాల భూమిని పెత్తందారులు ఆక్రమించుకుంటే గ్రామశాఖ ఆధ్వర్యంలో వివరాలు



సేకరించి ఆ భూమిలో 400 మందితో గుడిసెలు వేయించారు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామంలో 4ఎకరాల ప్రభుత్వ స్థలంలో 350 మందితో గుడిసెలు వేయించడం జరిగింది. పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామంలో 1993లో అప్పటి ప్రభుత్వం దళితులకు ఆ భూమినివ్వగా ఆ భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం లాక్కొని 30డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించింది. దళితుల నుండి లాక్కున్న భూమిలో నిర్మించిన ఇండ్లను వాళ్లకే ఇవ్వాలని కెవిపిఎస్ పోరాటం చేయగా, వారికే ఇస్తామని చెప్పి దళితేతరులకు ఇచ్చే ప్రయత్నం చేయడంతో 6నెలల పాటు ఆందోళన చేసి మరీ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆ ఇండ్లను భూములు కోల్పోయిన దళితులకే ఇప్పించడం జరిగింది.

భూ నిర్వాసితులకు ప్యాకేజీ కోసం పోరాటం

భూపాలపల్లి జిల్లాలో సింగరేణి గనులు, జెన్‌కో ప్లాంట్ కింద భూములు కోల్పోయిన వారికి, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల కింద భూములు కోల్పోయిన రైతులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ (ఎం) నాయకత్వంలో భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనలో సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఓసి గనుల వల్ల గడ్డిగానిపల్లిని మరో ప్రాంతానికి తరలించాలని, గణపురం మండలం దుబ్బపల్లిని యాష్ ప్లాంట్ వల్ల, మాధవరావుపల్లిని మరో ప్రాంతానికి తరలించి నష్టపరిహారంతో పాటు వారికి పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పార్టీ పోరాటం చేస్తుంది.

కూలీ పోరాటాలు

ములుగు జిల్లా వెంకటాపూర్, వాజేడు, ఏటూర్‌నాగారం మండలాల్లో కూలీ పోరాటాలను నిర్వహించారు. 88గ్రామాల్లో ఈ పోరాటం జరిగింది. 9-21 రోజులు సమ్మె చేసి కూలీని పెంచుకున్నారు.

పోడు భూములపై పోరాటం

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధానంగా ములుగు, మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాలో పోడు భూములపై ఆదివాసీలకు హక్కులు కల్పించాలని పార్టీ, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పోరాటం చేశాయి. భూపాలపల్లి జిల్లాలో 6వేల మంది పోడు రైతులతో కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ములుగు జిల్లాలో పోడువ్యవసాయానికి పట్టాలు ఇవ్వాలని ఏటూర్‌నాగారం ఐటిడిఎను ముట్టడించారు. 5వేల మందికి ఇప్పటి వరకు పట్టాలు ఇచ్చారు. ములుగు జిల్లాలో వలస ఆదివాసులు 63 కేంద్రాల్లో వున్నారు. వీరికి ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని, ఈ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని పార్టీ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది.

స్థానిక సమస్యలపై పోరాటం

హన్మకొండ జిల్లాలోని కాజీపేటను రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని పార్టీ ధర్నా నిర్వహించింది. రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని ఛలో హైద్రాబాద్ కార్యక్రమంలో భాగంగా 500మంది రైల్వే జీఎం కార్యాలయం ముందు ధర్నా చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో 1,500మందితో బహిరంగసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకారత్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కోసం ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. మహబూబాబాద్‌లో ఐటిడిఎను, సాగునీటి కోసం రిజర్వాయర్‌లను ఏర్పాటు చేయాలని పలు కార్యక్రమాలను నిర్వహించారు. పరిశ్రమల కారిడార్, రింగ్ రోడ్డు నిర్మించాలని మహబూబాబాద్ జిల్లా కేంద్రం రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా విస్తరించి వుండడంతో ఆర్‌ఓబిలను నిర్మించాలని పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మించి ప్రారంభించకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాబు,
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామస్వామి

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం, సిఐటియు జిల్లా కార్యదర్శులు ఇసంపల్లి బాబు, ముక్కెర రామస్వామిలు పిలుపునిచ్చారు. ఆదివారం కార్మిక కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా వరంగల్ ఉర్సుగుట్ట సిఐటియు కార్యాలయంలో అఖిలభారత రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, వర్గ సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, కృష్ణారెడ్డి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపల్లి బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ కార్మికుల జీవన విధానాలపై పాలకులు నిరంతరం దాడి చేస్తున్న నేపథ్యంలో జనవరి 19న కార్మిక కర్షక ఐక్య దినంగా జరపాలని సంయుక్తంగా నిర్ణయించినట్లు తెలిపారు. కేంద్ర కార్మిక యూనియన్‌లు, జాతీయ ఐక్య ఫెడరేషన్ జరిపిన సమ్మె సందర్భంగా రూపొందించిన డిమాండ్లతో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చెల్లింపు, రైతులకు గిట్టుబాటు ధర చెల్లింపు చట్టం అమలుపై నిత్యం పోరాటాలు కొనసాగిస్తూనే ఉంటామన్నారు. ధరల పెరుగుదల ఆహారం నిత్యవసర వస్తువుల ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం ప్రభుత్వాలపై పోరాటం కొనసాగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు కార్మిక కర్షక హక్కులను కాలరాస్తూ చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు



లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి రైతాంగాన్ని కార్మిక వర్గాన్ని నట్టేటా ముంచేలా బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గతేడాది రైతులకు నల్ల చట్టాలను తీసుకువచ్చి స్వేచ్ఛ మార్కెట్ లేకుండా చేసే ప్రయత్నం చేస్తే 13నెలల పాటు ఢిల్లీలో రైతాంగం పోరాటం చేస్తే దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం మళ్లీ వారి హక్కులను కాలరాసేలా ప్రయత్నిస్తుందన్నారు. కొత్త రాజ్యాంగాన్ని సష్టించి మరోసారి దేశాన్ని పేదరికంలోకి నెట్టి రైతాంగాన్ని, కార్మిక వర్గాన్ని వ్యవసాయ కూలీలను దుర్భరమైన జీవితంలో నెట్టేలా బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మద్దూరు రవీందర్, సదానందం, అంకటి శ్యాం, రాఘవరెడ్డి, జుబేదా, జహీదా, ఇస్మాయిల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల నర్సిరెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నర్సిరెడ్డి, స్వప్న, రఘుపతి గ్రామపంచాయతీ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్, మురళి, మహబూబ్, మల్లేశం, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరు

ప్రభుత్వ భూములను పరిరక్షిస్తాం..

టీపీసీ సభ్యులు పెండెం రామానంద్

నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. కళాశాలకు చెందిన స్థలాన్ని చదును చేసిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా రామానంద్ మాట్లాడుతూ పట్టణంలోని నెక్కొండరోడ్ మల్లంపల్లి రోడ్డులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులు కొంతమంది కబ్జా చేశారని అన్నారు. దొంగే దొంగ అన్నట్టుగా బీఆర్ఎస్ నాయకులు ఎక్కడికక్కడ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని నేడు కాంగ్రెస్ నాయకులపై



దుష్ప్రచారానికి ఒడిగట్టారని అన్నారు. నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే నాటి కాంగ్రెస్ నాయకులు పెండెం కట్టయ్య 60ఏళ్లగా పేద ప్రజల అండగా నిలిచారని అన్నారు. సొంత ఆస్తులను అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర తమ తాతయ్య పెండెం కట్టయ్యదని గుర్తు చేశారు. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ నిలిచిందని అన్నారు. అదే గత ప్రభుత్వ బీఆర్ఎస్ నాయకులు పేద ప్రజల భూములను ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్లాదిగా గడించిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన భూమిని ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళీ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవికుమార్, చిప్ప నాగ తదితరులు పాల్గొన్నారు.



సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి ఆదేశాలు జారీ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయ బోతున్న రైతు భరోసా, ఇంది రమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్‌కార్డు పథకాల సర్వే తీరుపై మండలంలోని ఏడు గురు అధికారుల టీం లీడర్స్‌తో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె సర్వేను పకడ్బందీగా నిర్వ హించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ కల్పన, తహసిల్దార్ టి. వెంకట స్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్, ఏవో ప్రశాంత్ కుమార్, ఎంపీఓ పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించే నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు సర్వే ప్రక్రియలో ఈ నెల 21నుండి జరుగనున్న గ్రామ సభలు నిర్వహణ విధులలో జిల్లా, మండలస్థాయి అధికారులు నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

హన్మకొండలో లలిత జ్యువెలరీ మార్ట్ ప్రారంభం

హాజరైన ఎంపీ, మేయర్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రముఖ నగల రుద్రవరం సంస్థ లలిత జ్యువెలరీ హనుమకొండ నగరంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభమైంది. షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండ సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయన రాజేందం రెడ్డి, లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య



మేయర్ గుండ సుధారాణి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రముఖ నగల షోరూం హనుమకొండ నగరంలో ప్రారంభం రావడం సంతోషకరమన్నారు. షోరూం ప్రారంభంతో ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో నగల ధరలు ఉండడం మంచి పరిణామం అన్నారు. సందర్భంగా షోరూంలోని నగలను వస్త్రాభరణాలను పరిశీలించి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ 40ఏండ్లకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామియా గుర్తింపు తెచ్చుకున్న లలిత జ్యువెలరీ ఇప్పుడు హనుమకొండలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు నగలపై తరుగులో రెండు శాతం తగ్గింపు, క్యారెట్‌కు 6000 తగ్గింపు ఉన్నట్లు తెలిపారు. లలిత జ్యువెలరీ షోరూంలో మార్కెట్ కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, శ్రీమాన్, జ్యువెలరు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నిట్‌లో సైన్స్ కమ్యూనికేషన్‌పై వర్క్‌షాప్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బయోటెక్నాలజీ డిపార్ట్మెంట్, రాష్ట్రీయ ఆవిష్కార్ అభయాన్, స్కోప్ ప్రాజెక్టు నిట్ వరంగల్, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా కమిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో సైన్స్ కమ్యూనికేషన్ ఒకరోజు వర్క్‌షాప్‌ను ఆచార్య అంజయ్యులు సంధానకర్తగా వ్యవహరించిగా నిట్ వరంగల్ విశ్వేశ్వరయ్య స్కిల్ డెవలప్మెంట్ భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆచార్య రామరాజు జీవ పరిణామ సిద్ధాంతం, సెన్స్ బయో మెటీరియల్స్ జనరేషన్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో వివరించారు. డాక్టర్ రాములు జీవ పరిణామ సిద్ధాంతాన్ని రుజువులతో తెలియజేశారు. ఎన్విరాన్మెంటల్ సబ్ కమిటీ కన్వీనర్, కె బి ధర్మ ప్రకాష్ గో గ్రీన్ బ్రీతింగ్ టుమారో అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమంలో భాగంగా ఆచార్య రామరాజు, రిటైర్డ్ అటవీ అధికారి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కాజీపేట పురుషోత్తంలో కలిసి వర్క్‌షాప్‌కు హాజరైన వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామంచ బిక్షపతి, జిల్లా నాయకులు పరికిపండ్ల వేణు, సుమలత, వకుళాభరణం శ్రీనివాస్, వందన, సుమతి, డాక్టర్ ప్రభాకర్‌చారి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



యువత సమాజ శ్రేయస్సుకు పాటు పడాలి

బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి

యువతలో వ్యక్తిత్వ వికాసంపై రాష్ట్రస్థాయి యువజన మహాసభ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

యువత ఒక చేంజ్ మేకర్ (మార్పుకు మార్గదర్శకులు)గా రూపొంది సమాజంలోని రుగ్మతలను ఎదుర్కోవాలని బాల వికాస సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడి అన్నారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో తమలో ఉన్న ప్రతిభను యువత సక్రమ మార్గంలో పెట్టి సమాజ శ్రేయస్సుకు పాటు పడాలని సూచించారు. ఆదివారం బాలవికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో యువతలో వ్యక్తిత్వ వికాసంపై రాష్ట్ర స్థాయి యువజన మహాసభ బాల వికాస ట్రైనింగ్ సెంటర్ ఫాతిమానగర్లో నిర్వహించారు. యువత తమ వ్యక్తిత్వాన్ని, సరియైన వృత్తి ఎంపిక విధానం పెంపొందించుకోవడానికి తగు సలహాలను, సూచనలను ఇచ్చారు ఇచ్చారు. బాల వికాస సంస్థ సంవత్సరానికి దాదాపు 2000మంది యువతి యువకులకు వివిధ పథకాల ద్వారా ఒక కోటి రూపాయలను వెచ్చిస్తుందని, అందులో భాగంగా యువత ఉన్నత విలువలతో జీవిస్తూ, తమ సామర్థ్యంతో సమాజానికి తోడ్పడేలా ప్రోత్సహించేందుకు వికాస (అనాథ) పిల్లలకు చేయూతగా 600మంది పిల్లలకి బ్యాగులు, పుస్తకాలు, ట్రావెల్ బ్యాగ్లను అందచేశారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట, నాగర్ కర్నూల్, రామాంతపూర్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, కరీంనగర్ జిల్లాల నుండి పిల్లలు హాజరయ్యారు. 101 మంది మెరిట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5000ల స్కాలర్షిప్ జనవికాస సహకారంతో అందజేశారు. చివరగా 600 మంది పిల్లలకు సుమారు 20 లక్షల విలువైన ప్రోత్సాహకాలను అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉద్యోగవకాశాలు సన్న గిల్లుతాయని ,యువత తమలోని వినూత్నమైన ఆలోచనలను సమాజ శ్రేయస్సే లక్ష్యంగా చేసుకొని తమ వ్యాపారాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జన వికాస అధ్యక్షుడు సింగారెడ్డి లూర్దు మర్రెడ్డి మాట్లాడుతూ జన వికాస సహకారంతో చదువుకుంటున్న ప్రతి ఒక్కరు మంచి ఉన్నతమైన స్థానానికి చేరిన తరువాత తమ వంతు కృషిగా పరులకు ఉపయోగపడినప్పుడే జన వికాస యొక్క ఉద్దేశం నెరవేరుతుందన్నారు. ముఖ్యంగా సమాజంలో కుల వ్యవస్థను రూపు మాపేందుకు నడుం బిగించాలని సూచించారు. మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేర్చుకోవాలనే తత్వంతో ఉండాలి అని విద్యార్థులు ఫిజికల్ హెల్త్, సోషల్ హెల్త్, మెంటల్ హెల్త్, అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. విద్యార్థులు ఆలోచించే విధానం అందరికి ఆదర్శంగా , ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి, పాజిటివ్ అట్టిట్యూడ్తో ఉండాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలవికాస ప్రోగ్రాం మేనేజర్లు లత, సునిత, ప్రోగ్రాం ఆఫీసర్లు మంజుల, ప్రతాప్ రెడ్డి, బాల వికాస సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సర్వేలో కార్యకర్తలు భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా లబ్దిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్తలు భాగస్వాములు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్య కర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్దిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్దిదారులను దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 21 నుండి 25వరకు గ్రామసభలు నిర్వహిస్తున్న తరుణంలో సభల్లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకు అతీతంగా మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చల్లా చక్రపాణి, మారెపల్లి రవీందర్, శానం కుమారస్వామి, నిమ్మల రమేష్, కొమ్ముల భాస్కర్, డిటిరెడ్డి, దుబాసి కృష్ణమూర్తి, గోపాల్ రెడ్డి, ఫైడి, జగన్, భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా తరలిస్తున్న గుడుంబా పట్టివేత

నవతెలంగాణ-ఆత్మకూర్

గుడుంబాను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని ఆత్మకూరు పోలీసులు ఆదివారం అదుపులో తీసుకున్నారు. స్థానిక ఎస్సై తిరుపతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం స్థానిక పోలీసులు నీరు కుళ్ల గ్రామంలో పెట్రోలింగ్ చేసే క్రమంలో చిన్న కేశవస్వామి గుడి వద్దకు ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి పోలిసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలీసులు వెంబడించి అదుపులో తీసుకుని విచారించారు. నల్లబెల్లి మండలం రేలగుంట చెందిన రాజు (58) అని తెలిపాడు. నిషేధిత గుడుంబాను మండలంలోని ఆయా గ్రామాలకు తరలిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. అతని నుండి 20లీటర్ల గుడుంబా, గ్లామర్ ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి తదుపరి చర్య నిమిత్తం అతనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.



కార్పోరేట్లకు తొత్తులా వ్యవహరిస్తున్న బీజేపీ

-కార్మికులు,రైతాంగంపై కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తోంది

-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

-హనుమకొండలో కార్మిక కర్షక మైత్రి జిల్లా సదస్సు

నవతెలంగాణ నయీంనగర్

కేంద్రలోని బీజేపీ మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు తొత్తులా వ్యవహరిస్తూ కార్మికవర్గం, రైతాంగంపై దాడిని తీవ్రం చేసిందని, దీన్ని ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని సుందరయ్య భవన్‌లో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యతా దినోత్సవ జిల్లా సదస్సు ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో ముఖ్యవక్తగా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులకు కనీసవేతనాలు, రైతాంగానికి గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం వంటి వాటితో పాటు మొత్తం 13డిమాండ్ల పరిష్కారం కోసం 1982జనవరి 19న దేశవ్యాప్తంగా కార్మికవర్గం మొదటిసారి జాతీయ సమ్మె నిర్వహించిందని, కేంద్ర కార్మిక సంఘాలతో పాటు, ప్రభుత్వ రంగ ఫెడరేషన్లు, ఉద్యోగుల అసోసియేషన్లు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా ఇందులో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలిపారన్నారు. ఈ ఆందోళనను అణచివేయటానికి నాటి కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిందన్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రదర్శనలు చేస్తున్న వారిపై కాల్పులు జరపటంతో 10మంది అమరులు అయ్యారని, నాటి నుండి ప్రతియేటా జనవరి 19న కార్మిక, రైతు సంఘాలు ఐక్యతాదినం పాటిస్తున్నాయని ఆయన గుర్తు చేశారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తిరోగమన, కార్పోరేట్ అనుకూల విధానాల వలన దేశం పరిస్థితి అన్ని రంగాల్లో దిగజారిందని, అంబానీ, అదానీ వంటి కార్పోరేట్లకు దేశసంపదను కట్టబెట్టి కార్మికులు, రైతాంగం, పేదల బ్రతుకులను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మికచట్టాలను కాలరాస్తూ కార్మిక వర్గాన్ని యజమానులకు బానిసలుగా మార్చేలా 4లేబర్ కోడ్‌లు తెచ్చిందని,దీనితో కనీసవేతనాలు, పనిగంటలు, ఉపాధి భద్రత, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. వంటి పథకాల అమలు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వం అండ చూసుకొని యజమాన్యాలు తమ దోపిడీని తీవ్రం



చేశారని, వారానికి 90 గంటలు పనిచేయాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని, వ్యాపారాల్ని కూడా కార్పోరేటీకరణ చేసి రైతాంగాన్ని, చిన్న వ్యాపారులను దెబ్బతీస్తోందని, రైతాంగం సంవత్సరం పాటు పోరాడి రైతు వ్యతిరేక 3వ్యవసాయ నల్లచట్టాలను తిప్పికొట్టారని అయినా మోడీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదని విమర్శించారు. అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ను సైతం అవమానపరుస్తూ పార్లమెంట్లో కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యానించటం గమనిస్తే ఏకంగా భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి పూనుకున్నదని స్పష్టమౌతోందన్నారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి ప్రపంచంలో దేశప్రతిష్టను దిగజార్చటమే కాక, జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించి నిరంకుశ పాలనకు ప్రయత్నిస్తోందని, మతాల మధ్య గొడవలు సృష్టించి ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందని, ఆర్.ఎస్.ఎస్.అజెండానే నేడు బిజెపి ప్రభుత్వం అమలుచేస్తోందని విమర్శించారు. బిజెపి మోడీ-షా విధానాలు దేశాన్ని తిరోగమనం వైపుకు నెడుతున్నా మన రాష్ట్రంలోని అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్పార్టీలు మిన్నకున్నాయని వారు ఎవరి ప్రయోజనాలకోసం ఇలా వ్యవహరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య ఆఫీస్ బేరర్స్ జి ప్రభాకర్ రెడ్డి బొట్ల చక్రపాణి మెట్టు రవి పుల్ల అశోక్ ఎస్.రజిత బి.మహేష్ పెండ్యాల రవి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ బిక్షపతి చంద్రమౌళి అజీమా పద్మ రైతు నాయకులు నాగరాజు లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి మరో పోరాటం

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నామని, దీంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మరోపోరాటానికి సిద్ధమవుతున్నట్టు ఆ పార్టీ జిల్లా నాయకులు ఎం చుక్కయ్య అన్నారు. ఆదివారం సుర్జిత్ నగర్ పార్టీ శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యుల సమావేశం సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కారు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎం చుక్కయ్య హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వాలు అలసత్వం చేస్తున్నాయని, ఇప్పటికీ పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వే నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాజీపేట మండలంలోని ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి హద్దులు నిర్ణయించి కంచవేసి భూ కబ్జాదారుల నుండి ఆ భూములను రక్షించాలని కోరారు. రేషన్ కార్డులు, అన్ని రకాల పెన్షన్లు అర్హులైన వారందరికీ మంజూరు



చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలందరినీ సమీకరించి ప్రభుత్వ భూముల స్వాధీనానికి, మరో భూ పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య, పార్టీ నాయకులు పిండి జజ్జాలు, కావట్టి కేతమ్మ, కురుకు రజిత, రేణికుంట్ల మయూరి, ఎండి షర్ఫుద్దీన్, రాజమ్మకే రంజిత్, గోపాల్, పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి

వర్షాకాలం నాటికి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకుంటాం

53వ డివిజన్ ఎమ్మెల్యే నాయినిపర్యటన

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వచ్చే వర్షాకాలం నాటికి నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీలలో వర్షపు నీరు నిలవకుండా చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం 53వ డివిజన్ విజయ గణపతి కాలనీ, విద్యారన్యపురి, శంకర్‌నగర్‌లో పర్యటించారు.కాలనీల్లో ప్రధాన సమస్యలుగా ఉన్న సైడ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టితో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కాలానీలో ప్రధానంగా ఉన్న మూడు సీసీ రోడ్లకు, సైడ్ డ్రైన్‌లను నిర్మించాలని కాలనీవాసులు కోరగా వెంటనే సంబంధిత అధికారులను అంచనా వేసుకుని ప్రణాళికలు తీసుకురావాలని ఆదేశించారు.స్థానికంగా కాలానివాసులు కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు సహకరించాలని కోరగా నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ.10లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో ఇప్పటికే ప్రధాన కాలనీలలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తున్నామని



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్‌రెడ్డి, ఆర్టిఏ ఆఫీసియల్ మెంబర్ పల్లకొండ సతీష్, డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ కావ్య మహేందర్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, నర్సయ్య, రఘుపతి, రవీందర్, చారి, యూత్ నాయకులు మనీషా, అరుణ్, బాన్ని, అనిల్, రాజీర్, అవినాష్, రాజేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం

ఆటో కార్మికులతో 30ఏండ్ల అనుబంధం

మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ హయాంలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని, కాంగ్రెస్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగమయ్యాని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం త్రిచక్ర పొదుపు పరస్పర సహాయ సహకార సంఘం 4వ మహాసభ కార్యక్రమ నిర్వహణ కార్యక్రమాన్ని సంఘం కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్‌రెడ్డి, అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ సంయుక్తంగా నిర్వహించారు. మొదట సహకార రంగం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభ కార్యక్రమ ప్రారంభంలో చనిపోయిన ఆటో కార్మికులకు నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆటో కార్మికులతో తనకు 30ఏండ్ల అనుబంధం ఉందని, కరోనా కష్టకాలంలో ఆటో కార్మికులకు అండగా నిలిచామని, ఒక్కరి కోసం అందరం-అందరి కోసం అనే నినాదం త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేశామని తెలిపారు. నాడు సొసైటీ కొద్ది మందితో మొదలైవేల మందికి చేరుకుందని, నేడు సంఘం సంపద దాదాపు మూడున్నర కోట్లకు చేరుకుందని ఆటో కార్మికుల



జీవితాలు మార్చేందుకే సొసైటీని బలోపేతం చేశానని ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా, వారి యోగక్షేమాల్లో, మంచి చెడుల్లో తోడుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమ చివరిలో చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు (సభ్యునికి రూ.1లక్ష) 3లక్షల విలువైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. సంఘం సభ్యులకు బహుమతులు అందించారు.కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్, అధ్యాపకులు రాజయ్య గారు, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్‌రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేష్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేష్, దేవేందర్, సంజీవ, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు లక్ష డప్పులు, వేల గొంతుల మహా ప్రదర్శన

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నేడు ఎస్సీ వర్గీకరణ అమలు కోసం లక్షల డప్పులు వేల కోట్ల గొంతుల కార్యక్రమాన్ని సోమవారం హనుమకొండలో వేయిస్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమానికి బిసి నాయకులు కవులు కళాకారులు మేధావులు తమ సంపూర్ణ మద్దతు తెలుపనున్నారు. ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం హైదరాబాదులో లక్షల డప్పులు వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం నగరంలో భారీ సన్నహక ప్రదర్శన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

ఎస్సైని కలిసిన గట్లకానిపర్తి గ్రామ అభివద్ధి కమిటీ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జక్కుల పరమేశ్‌ను మండలంలోని గట్లకానిపర్తి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న పలు సమస్యలను ఎస్సైకి వివరించారు. ఈ కార్యక్రమంలో గట్లకానిపర్తి గ్రామ అభివద్ధి కమిటీ కన్వీనర్, కో కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే,మేయర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం హసన్‌పర్తి మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామ శివారులోని టివిఎస్-ఎస్ గ్రౌండ్‌లో బల్దియా ఉద్యోగులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ గుండు సుధారాణి లు సరదాగా కాసేపు క్రికెట్ ఆట ఆడి ఉద్యోగస్తులకు ఉత్సాహం నింపడం జరిగింది.అనంతరం డిఆర్ఎఫ్ , హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్ టీమ్స్ లను పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడకార్లకు ప్రోత్సాహకాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపరిడెంట్ ఆనంద్, ఉద్యోగస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలి

- వీఆర్వో సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉపేంద్రరావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎలాంటి షరతులు లేకుండా వీఆర్వోలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని, వీఆర్వోలకు పరీక్షలు పెడతామనే అంశంపై ప్రభుత్వం పునర్ ఆలోచించాలని వీఆర్వోల సంక్షేమ సంఘం నాయకులు గరికె ఉపేంద్రరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ మీటింగ్‌హాల్లో ఆదివారం తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉపేంద్రరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పూర్తిగా అశాస్త్రీయం, ధరణితో రాష్ట్రంలోని 70లక్షల మంది రైతుల్లో 50లక్షల మంది భూ బాధితులేనని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 5,139 మంది వీఆర్వోలకు తీవ్ర అవమానం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నూతన రెవెన్యూ చట్టం భూభారతితోనే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా 70లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందనీ, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్రంలోని అందరూ అమాత్యుల సహకారంతోనే పూర్వ వీఆర్వోలకు కూడా సముచితస్థానం దక్కుతుందని అన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో రైతులు, వీఆర్వోలు అరిగోస పడ్డారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన రెవెన్యూ చట్టం భూభారతితోనే రాష్ట్రంలోని రైతులకు, సామాన్య ప్రజలతో పాటు పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం కలుగుతుందన్నారు. అందుకే కొత్త ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.



వరంగల్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక..

గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరిక ఉపేందర్ రావు, జనరల్ సెక్రెటరీ విశ్వనాథ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా చాగంటి వేణు, జనరల్ సెక్రటరీగా హరి ప్రసాద్ ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ బోల శ్రీనివాసులు, కుక్కమూడి రమేష్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

జనవాసాల్లో పందులు సంచారం

రోగాల బారిన పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-ఆత్మకూర్

జన నివాస ప్రాంతాలకు దూరంగా ప్రత్యేక స్థలాల్లో పందులు పెంచుకోవాల్సిఉండగా మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో పదుల సంఖ్యలో పందుల యజమానులు జన నివాసాల్లో వదిలి పెట్టగా అవి చెత్త కుప్పల్లో, మురుగు కాలువల్లో సంచరిస్తూ మళ్లీ అవి ఇళ్ల పరిసరాల్లో సంచరిస్తున్నాయి. దీంతో ప్రజలకు రోగాల బారిన పడుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి పందులు గ్రామ ఆవాసల్లో తిరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. పందులను ఇళ్ల మధ్య నుండి దూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు.



యోగి వేమన జన్మదిన వేడుకలు

నవతెలంగాణ నయీంనగర్

వేమన భగవాన్ ఊరేగింపు వేడుకలు టీఎన్ జీఓఎస్ కాలనీ, శ్యామల ఏసీ గార్డెన్స్ వద్ద త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక జమ్మికుంట కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపులో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచించిన అనుభవ జ్ఞానమైన వంద ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, పింగిలి అశోక్‌రెడ్డి, నల్లాల రాజిరెడ్డి, సంపేట రాఘవులు, తుపాకుల దశరథం, రాజిరెడ్డి, కిషన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, వెంకటేశ్వర శ్రీరంగం, వీ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



కుంగ్ ఫూ కరాటే పోటీలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని అక్కంపేట గ్రామం పద్మశాలి భవన్‌లో తరుణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం కుంగ్ ఫూ కరాటే పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ కవిత మాట్లాడుతూ.. బాలికలకు కరాటే మానసికంగా శారీరకంగా ఎంతో ఉపయోగపడుతుందని, దీని పట్ల సమాజంలో జరిగే సంఘటనలను అరికట్టడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎంతో మంది నిరుపేద బాలికలకు ఉచితంగా టైలరింగ్, కంప్యూటర్ నేర్పబడుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ పి వీరాచారి, చీఫ్ ఇన్స్ట్రక్టర్ బి రవి కుమార్, బి రాజేందర్, స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.



వెలిశాలలో మా మస్జిద్ సందర్శనకు ఆహ్వానం

బీఆర్ఎస్ మండల నాయకుల హాజరు

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ముస్లిం మత పెద్దలు స్థానిక మసీదు ప్రాంగణంలో మా మస్జిద్ సందర్శనకు ఆహ్వానం అనే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొని మాట్లాడారు. మా మసీదుకు ఆహ్వానం... మంచి ఆలోచన అని అన్నారు. ముస్లిం కుటుంబాల పట్ల ఇస్లాం పట్ల అపోవాలని తొలగించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవిగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బందెల నరేష్, ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ ఎంపీటీసీలు ఆది రఘు, పోతనవెన ఐలయ్య, పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి మాజీ సర్పంచులు ఉద్ధమారి మహేష్, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నం చంద్రయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు



ములుగు మండల కొత్తూరు గ్రామానికి చెందిన తవిటీ సమ్మయ్య, కాసిందేవీపేట గ్రామానికి చెందిన కందికొండ విక్రమ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బాధిత కుటుంబాలను మంత్రి సీతక్క తనయుడు, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్‌రావు, మండల ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి దేవేందర్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాజు, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాంపల్లి సుమన్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఇండ్ల రవి, ఎట్టి సారయ్య వజ్జ రాజు, కట్ల సతీష్, ఉప్పుల రాజు, ఉప్పుల గౌతం దేవేందర్ పాల్గొన్నారు.



పకడ్బందీగా సర్వే చేపట్టాలి

- కాటారం సబ్ డివిజన్ కలెక్టర్ మయాంక్‌సింగ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక కోసం సర్వే పకడ్బందీగా చేపట్టాలని కాటారం సబ్ డివిజన్ కలెక్టర్ మయాంక్‌సింగ్ సూచించారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో అధికారులు చేపడుతున్న రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. సర్వే కొనసాగుతున్న తీరుపై ఆరా తీశారు. సర్వే బృందాలు పారదర్శకతతో వ్యవహరిస్తూ పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని ఆదేశించారు. అవకతవకలకు చోటివ్వకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలన్నారు. లబ్దిదారులు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే మండల అధికారులను సంప్రదించాలని, అర్హులైన వారికి పథకాలు అందుతాయని ఆందోళన చెందొద్దని అన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ శ్యాంసుందర్, తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీజ, రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయశాఖ తదితర అధికారులు ఉన్నారు.

15 ఏండ్లుగా ఎదురుచూపులే !

-ముందుకు సాగని వల్లెకుంట ఎత్తిపోతల పథకం -పట్టించుకోని అధికారులు -ఇబ్బందులు పడుతున్న రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని వల్లేకుంట గ్రామ పంచాయతీ పరిధి 500 ఎకరాలకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు అందించేందకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2010లో వల్లెంకుంట గ్రామంలో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించింది. ఏండ్లు గడుస్తున్నా ఎత్తిపోతల పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందగా ఉండడంతో ఉత్తిపోతల పథకంగా మారింది. పనులు ప్రారంభించిన నాటి నుంచి ఒప్పందం ప్రకారం పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ 20నెలల్లో పూర్తి చేయాల్సి ఉంది. కానీ, 15 ఏండ్లు గడుస్తున్నా పనులు పెండింగ్ ఉండటంపై ఎత్తిపోతల పథకం పనులు ఎప్పటికీ పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

వల్లెంకుంటలో ఎత్తిపోతల నిర్మాణానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్వాహణ సంస్థ ప్రణాళిక రూపొందించింది. రూ.5.92కోట్లతో వల్లెంకుంట ఎత్తిపోతల పథకాన్ని అప్పటి ఉమ్మడి రాష్ట్ర మంత్రి, ప్రస్తుత తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు 2010 డిసెంబర్ 29న శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా కొయ్యూరు మానేరు వాగు నుంచి పది మీటర్ల లోతు నుంచి అంతర్గతంగా పైజైన్ నిర్మించి వాగు ఒడ్డున 60 హార్స్ పవర్ గల మూడు విద్యుత్ మోటార్ల ద్వారా నీరు సరఫరా చేయాలి. అలాగే 3,510 మీటర్ల పొడవు పైప్ లైన్ నిర్మాణం చేపట్టి, ఎడ్లపల్లి రహదారి సమీపంలో ప్రధాన ట్యాంకు ఏర్పాటు, అక్కడి నుంచి మళ్లీ కుడి ఎడమల గుండా పైప్ లైన్ నిర్మాణం మరో నాలుగు చిన్న నీటి ట్యాంకులు నిర్మించాలని అప్పటి అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. తెలంగాణ ఏర్పడ్డాక అప్పటి ప్రభుత్వం 2019లో మిగిలిన పనులకు పూర్తి చేసేందుకు మరో కాంట్రాక్టర్తో అధికారులు ఒప్పందం కుదిరించి పనులు ప్రారంభించారు. మానేరు నది నుంచి మూడు కిలోమీటర్ల వరకు బిగించాల్సిన పైపు లైన్ 100 మీటర్ల వరకు జరిగి నిలిచిపోయాయి. కాగా, కొయ్యూరు ఎడ్లపల్లి మార్గం మధ్యలో డెలివరీ స్టీట్నర్ నిర్మాణం పెండింగ్ ఉండిపోయింది. కానీ, ఎత్తిపోతల ట్యాంకు వద్ద ఓ షెడ్డు నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, మోటార్లు బిగించే సమయంలో వర్షాలు ప్రారంభమయ్యాయి. వరదలు ఉప్పొంగి మానేరు నదిలో కొట్టుకు పోయాయి. అధికారుల నిర్లక్ష్యానికి తోడుగా



కాంట్రాక్టర్ అలసత్వంతో వెచ్చించిన నిధులు నీటి పాలయ్యాయి. దీంతో ఎత్తిపోతల పథకం పనులు మళ్ళీ మొదటి వచ్చాయి. దీన్ని ఎవరు పట్టించుకోవడంలేదని 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉండడంపై రైతు లు మండిపడుతున్నారు. దీనిపై మంథని, మహాదేవపూర్ ఇరిగేషన్ ఈఈలు జాయింట్ సర్వేలు చేసి నివేదికలు అందజేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు అందినట్లు సమాచారం. పెండింగ్ పనులు ఇప్పటికైనా పూర్తి చేసి సాగు నీరు అందించాలని కొయ్యూర్, వళ్లెంకుంట, గట్టుపల్లి గ్రామాల రైతులు కోరుతున్నారు.

పనులు సాగింది ఇలా..

2010 సంవత్సరంలో ఇరిగేషన్ శాఖ అధికారులు కాంట్రాక్టర్తో చేయించి పనులు ప్రారంభించారు. పని ప్రారంభం నుంచే ఆగుతూ.. సాగుతూ చేపట్టిన పనుల్లో పూర్తి కాకుండా కొంత మేరకు నిలిచిపోయాయి. దీంతో చేసిన పనులకు సదరు కాంట్రాక్టర్కు బిల్లులు చెల్లించారు. అతనిని తొల గించి రూ.1.36 కోట్ల నిధులతో మళ్లీ అగ్రిమెంట్ చేసి మరో గుత్తేదారుడితో పనులు మొద లుపెట్టారు. కానీ ఈ పనుల్లో 50 శాతం పనులు మాత్రమే జరిగాయి.

సాగునీటి కష్టాలు తీరుతాయి : సమ్మిరెడ్డి, రైతు, వళ్లెంకుంట

మానేరు నది ఎత్తిపోతల పథకం పూర్తయితే మాకు సాగునీటి కష్టాలు తీరుతాయి. నాకు ఉన్న ఎకరంన్నర పొలంలో బొగ్గుల వాగు ప్రాజెక్టు కాల్వల ద్వారా వచ్చే సాగునీరుతో ఒక పంట పండుతుంది. ఎత్తిపోతల పథకం పూర్తయితే రెండు పంటలు పండించుకుంటాం. పనులు పూర్తి జరిగే లా అధికారులు చర్యలు తీసుకోవాలి.

త్వరలోనే పనులు చేపడతాం : సారయ్య, ఇరిగేషన్ ఏఈ

ఎత్తిపోతల పథకం పెండింగ్ పనులకు మంథని, మల్హర్ అధికారులతో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయాల్సి ఉంది. ఇన్స్పెక్షన్ చేసిన నోట్ తమ వద్దకు రాగానా పెండింగ్ పనులకు కాంట్రాక్టర్తో అగ్రిమెంట్ చేయిం చి ఎత్తిపోతల పనులనును చేపడుతాం. త్వరలో పూర్తి చేసి అందు బాటులోకి తీసుకువస్తాం. వచ్చే వానాకాలం సీజన్కు సాగునీరు అందే లా క షి చేస్తాం.

మానసికోల్లాసానికి క్రీడలు : శ్రీపాద ట్రస్ట్ చైర్మెన్ శీనుబాబు



నవతెలంగాణ-మహదేవపూర్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీనుబాబు అన్నారు. మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, రమ్య ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జ్ఞాపకార్థం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు శనివారం రాత్రి-వాలీబాల్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజం అన్నారు. క్రీడా స్ఫూర్తితో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి విలాస్‌రావు, సింగిల్ విండో చైర్మన్ సల్లా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వామనరావు, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవల్లి మమతానాగరాజు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అశోక్, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నగేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో జరుగుతున్న రైతు భరోసా, రేషన్ కార్డులు జారీకి జరుగుతున్న క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని వివరించారు. ప్రస్తుతం రేషన్ కార్డల లబ్దిదారుల జాబితా సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే ఆదారంగా తయారు చేసిందని, ఇది తుది జాబితా కాదని స్పష్టం చేశారు. ఈ నెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టబోతుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు స్వీకరించాలని స్పష్టం చేశారు. గతంలో స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామ సభల్లో ప్రజా అభిప్రాయలు, ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్దిదారుల తుది జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటిస్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సూచించారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందిస్తారని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు, రహదారులకు, ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, తదితర వ్యవసాయానికి పనికిరాని భూముల వివరాలను విచారణ టీములు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీలో 2023-24లో కనీసం 20 రోజుల పాటు కూలి, పనులు చేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేస్తారని తెలిపారు. గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, ఏఓ సురేందర్ రెడ్డి, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

50వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సహకార బ్యాంకు ద్వారా ఇప్పటివరకు 50వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్టు సహకార బ్యాంకు సీఈవో రాజబాబు ఆదివారం నవతెలంగాణకు తెలిపారు. ఇప్పటివరకు 40వేల క్వింటాళ్ళ ధాన్యం డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాలో జమైనట్టు పేర్కొన్నారు కొంతమంది రైతులకు రూ.500 బోనస్ కూడా బ్యాంకు రైతు ఖాతాలో జమైనట్లు సమాచారమని పేర్కొన్నారు. వారం రోజుల లోపు అందరు రైతులకు వారి వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో చెరువు శాశ్వత నిర్మాణ పనులు చేయాలి



- పనులను అధికారులు పర్యవేక్షించాలి
- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క అన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీ దేవిపేట గ్రామంలో రూ.2కోట్ల86లక్షలతో మంజూరైన మారేడుగుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను మంత్రి సీతక్క ప్రారంభించి మాట్లాడారు. రెండేండ్ల కిందట అకాల వర్షాలతో మారేడుగుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టంతో పాటు పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నట్టు చెప్పారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అన్నారు. అధికారులు పనులను పర్యవేక్షించాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వర్ష కాలం లోపు రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, ఏటూరునాగారం ఏఎస్పీ, సంబంధిత అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల జాబితాను పకడ్బందీగా పరిశీలన చేయాలి

- భూపాలపల్లి ఎమ్మెల్యే
- గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ఈ నెల 26 నుంచి నాలుగు కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం గాంధీనగర్ గ్రామంలో నాలుగు పథకాల లబ్దిదారుల ఎంపికకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్‌ను స్వయంగా పరిశీలన చేశారు. ఈ నెల 26న రిపబ్లిక్ డే పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులను సమన్వయం చేసుకొని వివరాలను సేకరించాలని సూచించారు.



హెల్త్ క్యాంప్‌ల నిర్వహణ అభినందనీయం

ఆరోగ్యకర సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం నగరంపల్లి గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ - భూపాలపల్లి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హాజరై మెడికల్ క్యాంప్ ప్రారంభించి మాట్లాడారు. కంపెనీలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి సింగరేణి ఓసి త్రీ మేనేజర్ బిక్షమయ్య పాల్గొన్నారు.



'విజిట్ అవర్ మజీద్'లో పాల్గొన్న ఎమ్మెల్యే

టేకుమట్ల : టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో ఆ గ్రామ మజీద్ - ఈ - తవక్కల్ కమిటీ నిర్వాహకులు విజిట్ అవర్ మజీద్ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి హాజరై మాట్లాడారు. సమాజంలో ఐక్యత, శాంతి, సామరస్యం, సోదరభావం పెంపొందించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం వల్ల ఇస్లాం, ముస్లిం పట్ల ఉన్న అపోహలు తొలగి, సమాజ శ్రేయస్సుకు అందరినీ ఏకతాటిపైకి తీసుకువస్తుందని అన్నారు. మండల జిల్లా నాయకులు, కార్యకర్తలు, మసీదు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావంతుల కోసం కలాం ఫౌండేషన్

- సీనియర్ సిటిజన్స్
- జిల్లా కో -కన్వీనర్ కొండపర్తి సదానందం

నవతెలంగాణ - ములుగు

విద్యావంతులకు కలం ఫౌండేషన్ ఎంతో ఉపయోగపడుతుందని సీనియర్ సిటిజన్స్ జిల్లా కో కన్వీనర్ కొండపర్తి సదానందం తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రూప్ ఫోర్ ఉద్యోగస్తునికి సన్మాన కార్యక్రమం జరిగింది. సభాధ్యక్షులుగా జెన్కో కార్మిక సంఘం అధ్యక్షులు అల్లం ఓదెలు వ్యవరించగా ముఖ్యఅతిథిగా సదానందం హాజరై మాట్లాడారు. ఆరోగ్యవంతమైన యువత, సమాజాన్ని నిర్మించడంలో వైద్య,విద్య ముఖ్య పాత్ర వహించే వ్యవస్థలు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్ఓ ఆఫీస్‌లో పనిచేస్తున్న సన్మాన గ్రహీత గట్టు అఖిల్ కుమారస్వామి సేవలు మరువలేని అన్నారు. కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇలాంటి సన్మాన, అభినందన కార్యక్రమం చేపట్టడం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీతలను సత్కరించి మెమోంటో బహుకరించారు. ఈ కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ వ్యవస్థాపన అధ్యక్షులు సర్వర్ అహ్మద్, మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, సామాజిక కలం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సాంబయ్య పటేల్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తపల్లి



ఆనందం, పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ యువత మండల అధ్యక్షులు కట్టేకొల్ల వెంకటేష్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు అంతటి రామ్‌గౌడ్, అంబేద్కర్ సంఘం నాయకులు ఎర్ర పోశయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నక్క సదయ్య, గ్రామస్తులు, మల్లేష్‌యాదవ్, చిర్ర శివ గౌడ్, ఎర్ర సుధాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

- అర్హులందరికీ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు

నవతెలంగాణ-ములుగు(కన్నాయిగూడెం)

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దని, అర్హులందరికీ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు అన్నారు. ఈ నెల 26న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇతర పథకాల పంపిణీ సర్వే నిరంతర ప్రక్రియలో భాగంగా ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామంలో ప్రభుత్వ అధికారులు సర్వే చేపట్టారు. అధికారాలతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాడి రాంబాబు పాల్గొని మాట్లాడారు. మండలంలో అర్హులందరికి రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల లిస్టులో పేర్లు రాని వారు ఆందోళన చెందొద్దని అన్నారు. కులగణన, సోసియో ఎకనమిక్ సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరికైనా కార్డులు రాని పక్షంలో గ్రామ సభలలో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రైతు భరోసా ఇంతకు ముందు ప్రభుత్వం సాగులేని భూములకు ఇచ్చి నిరుపేదలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో సాగుచేసే భూములకు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద రూ. 12000 ఇస్తుందన్నారు. భూమిలేని నిరుపేదలకు, కూలి చేసుకునే వారికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఏటా రూ.12000 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి జాడి రాంబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జిల్లా ఎస్టీ, ఎస్సీ కమిటీ మెంబెర్, సునార్కని రాంబాబు, గ్రామ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు, సీనియర్ నాయకులు ఆనందరావు, తహసీల్దార్, ఆర్ఐ, ఏఈఓ, మండల స్పెషల్ అధికారులు, స్థానిక, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 బ్యాచ్ ,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. విద్యార్థి దశ నుండి ఇప్పటివరకు స్థిరపడిన విధానము కుటుంబ నేపథ్యము తదితర అంశాలను ఒకరినొకరు చెప్పుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యా బోధనలు నేర్పిన గురువులు శ్రీనివాసరావు, వీరయ్య, వెంకటరెడ్డి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమారెడ్డి, అటెండర్లు రామదాసు, షరీఫ్, వెంకటయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందించిన గుత్తికొండ ప్రసాద్, పాలడుగు కిషోర్, పల్లేపాటి సమ్మిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అనగం సురేష్, పాడియా గాంగు, రంజాన్‌ను అభినందించారు.



మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమానికి విచ్చేసిన పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఈ జిల్లాకు వచ్చినప్పటి నుంచి యువతకు క్రీడలు, విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్నారని ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ తిరుపతిరావు, డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్, ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నెహ్రూనాయక్, ఐఎంఏ అధ్యక్షులు నర్సంపేట డాక్టర్ జేయుడు, రెడ్‌క్రాస్ చైర్మన్ వరప్రసాద్, సోషల్ ఆడిట్ కె.ప్రసాద్‌రావు , ఐఎంఏ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం



నవతెలంగాణ-కొత్తగూడ

మండలం కేంద్రంలోని జంగవానిగూడెం (రాంపూర్) గ్రామంలో ఈక అశోక్ రైతుకి చెందిన ప్రమాదవశాత్తు గడ్డివాము అగ్నికి అహుతి అయింది. సుమారు రూ.20వేల విలువ గల వరిగడ్డి పూర్తిగా కాలిపోయింది. పశువుల కొట్టం కావడంతో దానికి సంబంధించిన కలప కూడా పూర్తిగా కాలిపోయింది.

వేయిగొంతులు, లక్ష డప్పుల మోతలతో హైదరాబాద్ దద్దరిల్లాలి

- 7 లోపు వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవం..
- ఎమ్మార్పీఎస్ కళ్లెం నూతన గ్రామ కమిటీ ఎన్నిక
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ



నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మండే మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు లక్ష డప్పులై మోగుదాం, ఫిబ్రవరి 7న మందకృష్ణన్న పిలుపునందుకొని వేల గొంతులు- లక్ష డప్పుల దండోరా సాంస్కృతిక యుద్ధాన్ని కొనసాగించేందుకు ప్రతి మాదిగ బిడ్డ సంకకు డప్పు వేసుకొని హైదరాబాద్‌కు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం కేంద్రంలోని కళ్లెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ సమావేశం దండోరా కళామండలి మహిళా అధ్యక్షురాలు కానుగంటి కవిత మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, దండోరా కళామండలి జిల్లా అధ్యక్షులు గజవెల్లి ప్రతాప్, జిల్లా గౌరవ అధ్యక్షులు గూగిల్ల నరసయ్యతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను దేశంలో మేమే మొదట అమలు చేస్తామని ప్రకటించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయడంలో స్వార్థపరుల కుట్రలకు తలొగ్గి నిర్లక్ష్యం వహిస్తుందని, దీనివలన మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం విభేదించడం అంటే రాజద్రోహమే అవుతుందని, కొంతమంది మాల స్వార్థపరులు తమకున్న పలుకుబడితో వర్గీకరణను అమలు కాకుండా కుట్రలు చేస్తూ ద్రోహం చేయ చూస్తున్నాంన్నారు. మాదిగ, ఉప కులాల ప్రజలు ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. ఫిబ్రవరి 7న వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన హైదరాబాదులో జరగబోతుందన్నారు. అనంతరం నూతన కళ్లెం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గండి సురేష్ మాదిగ, ఎంఈఎఫ్ నేత మబ్బు పరశురాములు, దండోరా కళామండలి నాయకులు, ముఖ్య సలహాదారులు కడారి శ్రీనివాస్, గడ్డం యాదగిరి, గడ్డం రాజు, గజవెల్లి రాజశేఖర్, దామెర లావణ్య, మిడతపల్లి పరశురాములు, గొలనుకొండ చైతన్య, చింతల సిరి సప్న, ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్ల మహేష్ మాదిగ, మబ్బు కన్నయ్య మాదిగ, తిప్పారపు బాలయ్య , ఆదాం మాదిగ, క్రాంతి కుమార్ మాదిగ, కరుణాకర్ మాదిగ, ఐలయ్య మాదిగ కళ్లెం గ్రామ కమిటీ నాయకులు, గ్రామ మాదిగ ప్రజలు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లకు ఆర్థికసాయం



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్లకు ఇటీవలే మాతృవియోగం కలగడంతో ఆదివారం జనగామ రూట్ శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఆదివారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షులు బక్క నాగేష్ మాట్లాడుతూ యూనియన్‌లో సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గుగులోతు బాలునాయక్, కార్యదర్శి గోనేకిరణ్, మాజీ అధ్యక్షులు రావుల భిక్షపతి తోపాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బిజెపి మండల అధ్యక్షులు రవికుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని శాతాపురంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజ్‌తో కలిసి పాల్గొని మాట్లాడారు. నూతన మండల అధ్యక్షునిగా మారం రవికుమార్ ఎంపిక కావడం పట్ల బిజెపి గ్రామ అధ్యక్షుడు ఇటికాల సోమాజితో పాటు సీనియర్ నాయకులు ఆనగంటి వెంకటేశ్వర్లు, బొందుగుల రాము, బొందుగుల కనకరాజు, ఏనుగుతల ప్రశాంత్, లక్ష్మణ్, వెంకన్న, వెంకటేష్‌లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మల్కాపూర్ రైతులకు సాగునీరందించాలి

- ఎమ్మెల్యే కడియంకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం మల్కాపూర్ రైతులకు సాగునీరందించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఆదివారం ఎఎంసీ డైరెక్టర్ యశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ధర్మసాగర్ నుంచి మల్లన్నగండి వెళ్లే కెనాల్ ఈ-49వాల్ ఓపెన్ చేసినట్లయితే మల్కాపూర్ గ్రామరైతులకు సాగునీరు అందుతుందని, దయవుంచి దేవాదుల పెద్ద పైపులైన్ ఓపెన్ చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ యశ్వంత్ రెడ్డి, మాజీ సర్పంచులు కొంగరి రవి, బుచ్చిరెడ్డి, రైతులు మల్లారెడ్డి, పుల్ల రవి, కనకం వెంకటయ్య కుమార్, చింతల రవి, తదితరులు పాల్గొన్నారు

ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తాం

- అర్హుల ఎంపిక అత్యంత కీలకం
- లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-జనగామ



ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని శామీర్‌పేట్, పసరమడ్ల గ్రామ పంచాయతీల్లో, బచ్చన్నపేట, నర్మెట్ట మండలాల పరిధిలో అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో గల ఇందిరమ్మ కాలనీలో నాలుగవ రోజు కొనసాగుతోన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో సందర్శించి, నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది.? ఎన్ని ఇండ్లు పూర్తయ్యాయి వంటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరా తీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు. ఈసర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు (రేపటి) లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలని, లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా తీసుకెళ్ళాలని, నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ముసాయిదా జాబితాను రూపొందించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతోందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు, కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను అందజేస్తామని, కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యులు లేని వాటి దరఖాస్తులను, అదే విధంగా గతంలో మీ-సేవా కేంద్రాల్లో కొత్తగా కుటుంబసభ్యుల చేర్పుల కోసం, మ్యుటేషన్స్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజాపాలన సేవా కేంద్రంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షుణ్ణంగా సర్వే జరుగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వంద శాతం పూర్తయ్యిందని, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్ లాగిన్‌లలోని సూపర్ చెక్‌లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. అలాగే గ్రామ సభలను నిర్వహించి, వాటిలో ఈలబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని, అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని, ఇంకా ఎవరైనా మొత్తానికే అర్జీ చేసుకోని వారు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా పారదర్శకంగా ఈసర్వే చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా కింద సాగుకు అనువుగా లేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. ఈపరిశీలనలో మండల ప్రత్యేక అధికారి రామారావునాయక్, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాగుకు అనువుగా లేని భూములను గుర్తించాలి



- కలెక్టర్ రిజ్వాన్ బాషా తషేక్

నవతెలంగాణ-బచ్చన్నపేట

రైతు భరోసా కింద సాగుకు ఎకరాకు రూ.12 వేలు ప్రభుత్వం ఈసీజన్ నుండి పంపిణీ కార్యక్రమం ఈనెల 26 నుండి చేపడుతున్న సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి సాగుకు అనువైన యోగ్యమైన భూములను గుర్తించాల్సిన అవసరం ఉందని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సాగుకు ఆమోదయోగ్యం కాని భూములను రాదని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈసందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలో ఉన్నటువంటి భూములను నాలా కన్వర్షన్, చేసినటువంటి భూములతో పాటు రిజిస్ట్రేషన్ అయి ఉండి ఇప్పటికీ వ్యవసాయ భూములుగా ఉన్నటువంటి వాటిని కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి భూములను గుర్తించి వేరు చేసి పూర్తిగా రైతులకు లబ్ధి చేకూరాలని చూడాల్సిన అవసరం ఉందన్నారు. వీరి వెంట ప్రత్యేక అధికారి రామారావునాయక్, తహసిల్దార్ ఎంటీ ప్రకాష్‌రావు, ఎఈవో రాజు, తదితరులు ఉన్నారు.

సర్వే ప్రక్రియ పరిశీలన

మండలంలో నాలుగవ రోజు కొనసాగుతోన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎంత మేరకు సర్వే జరిగింది? ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, ఎమ్మార్వో ప్రకాష్ రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

- గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ
- గ్రామ, వార్డు సభలకు విస్తృత ఏర్పాట్లు
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్‌లతో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీవోలు, ఎస్డీసీలు, జిల్లా, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దార్లతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వే పరిశీలన ప్రక్రియ, గ్రామ, వార్డు సభల నిర్వహణపై గూగుల్ మీట్ (టెలీ కాన్ఫరెన్స్) ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 26న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి సర్వే పరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా గ్రామ సభలు, వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా, మీ-సేవా కేంద్రాల ద్వారా, ఎంపీడీవో కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు, కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వే తీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ, వార్డు సభల నిర్వహణకు బ్యానర్‌లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈగూగుల్ మీట్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్‌నాయక్, డీఆర్‌డీవో వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్‌ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఏఓ రామారావునాయక్, హౌసింగ్ ఈఈ మత్రునాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గోనెగాళ్ళ మాతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆదివారం డిస్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆమెను పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలను ఆర్థిక సాయంగా కోడూరు శివకుమార్ గౌడ్ తేందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను మాతమ్మ కుటుంబ సభ్యులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తాటికొండ వడ్ల నరసింహచారి, చెవిటి సోమయ్య, చెవిటి శ్రీకాంత్, పారుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

పీఎసీఎస్ చైర్మన్ కూతురుకు ఆశీస్సులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



పీఏసీఎస్ చైర్మన్ కూతురు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో 1993-94 లో చదువుకున్న తోటి మిత్రులు, అలాగే మండల జర్నలిస్టులు ఆమెకు ఆశీర్వాదాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశీస్సులు అందించిన వారిలో పద్మశాలి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ గుర్రపు బాలరాజు, తోటి జర్నలిస్టు మిత్రుడు సందెల బాల సిద్ధులు, మాజీ వార్డ్ మెంబర్ కోడూరు మహాత్మాచారి, సందెల సతీష్ కుమార్, రాగీరు మురళి, రామదాసు, ఎండీ సమీయుద్దీన్, తంగళ్ళపల్లి రవీందర్, జమ్ముల విజయభాస్కర్, నీల రజిని, నికత్ సుల్తానా, భార్గవి, విజయలక్ష్మి, జర్నలిస్టులు మూసిని వీరగౌడ్, తేలు కంటి మురళి, మేకల శ్రీనివాస్‌రెడ్డి, జంగిలి భిక్షపతి, హరికుమార్, మంచాల సంతోష్, కరుణాకర్, భాస్కర్, బాల్ నరసయ్య, తేలు కంటి శ్రీనివాస్, స్వామి, తిరుమల్‌రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్పెంటర్స్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఆవుల సీతయ్య , దొంతు నరేష్‌లు ఎన్నికయ్యారు. కోశాధికారిగా మహమ్మద్ ఖాజా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక ఓసి క్లబ్‌లో నిర్వహించిన ఎన్నికలలో వారు గెలుపొందారు. గెలుపొందిన వారు మాట్లాడుతూ కార్పెంటర్స్ సంక్షేమం కోసం కృషి చేస్తామని, కార్మికుల అభ్యున్నతికి పాటుపడతామన్నారు.

ఉచిత వైద్య శిబిరం.. మందుల పంపిణీ..



నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుర్రప్ప తండా గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరానికి మహబూబాబాద్ పట్టణానికి చెందిన శ్రీకరుణ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో (డీఎన్‌బీ జనరల్ మెడిసిన్) డాక్టర్ నవీన్ కుమార్ రోగులకు పరీక్షలు నిర్వహించి తండా వాసులకు బిపి, షుగర్, ఈసీజీ, పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది బషీర్, ప్రశాంత్‌రెడ్డి, రాకేష్, వెంకటేష్, విజయ్, వరుణ్, భారత్, అశ్వినీ, నీలిమ, తదితరులు ఉన్నారు.



రేషన్ కార్డుల సర్వే సక్రమంగా నిర్వహించాలి

- కలెక్టర్ రిజ్వాన్‌భాషా

నవతెలంగాణ-నర్మెట్ట

రేషన్ కార్డుల పంపిణీకి చేపట్టిన సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా సూచించారు. ఆదివారం నర్మెట్ట మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి సర్వే నిర్వహణను కలెక్టర్ రిజ్వాన్ భాష పర్యవేక్షించారు. ఈసందర్భంగా సిబ్బందికి, రెవెన్యూ అధికారులకు సర్వే ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రామాంజనేయ చారి, ఎంపీడీవో అరవింద్, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ సాయిబాబాలు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య


నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యార్థి ఆత్మహత్య చే సుకున్న సంఘటన మండలంలోని పడమటి కేస్వాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిలువేరు లక్ష్మి- ఉప్పలయ్య లకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మృతుడు నిఖిల్(15) అదే గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 10వతరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం తమ వ్యవసాయ బావి వద్ద ఉన్న పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.

ఎఎంసీ వైస్‌చైర్మన్‌కు పితృవియోగం

- పరామర్శించిన ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-లింగాలఘనపురం:



మండలంలోని వడిచెర్ల గ్రామానికి చెందిన మండల పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) తండ్రి కృష్ణ మూర్తి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. వారి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ శివరాజ్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు బిట్ల బాబు, మల్లారెడ్డి, దీలిప్‌రెడ్డి, నాగేందర్, మధు నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రమేష్, మండల నాయకులు వెంకటేష్, అనిల్, సంపత్, మోహన్, యాదగిరి మంగమ్మ, ఆంజనేయులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు

- ఫుట్ పాత్‌ల ఆక్రమణను ఖాళీ చేయాలి
- ఎస్సై లింగారెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రోడ్లపై వాహనాలను నిలిపితే చర్యలు తప్పవని ఎస్సై లింగారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పాలకుర్తి చౌరస్తాలో రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించారు. రోడ్లను ఆక్రమించుకున్న వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు తమ సామాగ్రిని తొలగించాలంటూ పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్‌ల ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ ఫుట్ పాత్‌లను, రోడ్లను వ్యాపారస్తులు, వాహనదారులు ఆక్రమించుకోవడంతో విశాలంగా ఉన్న రోడ్లు ఇరుకుమయంగా మారాయని తెలిపారు. దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని సూచించారు. వాహనాలను, ఆటోలను రోడ్లపై పార్కింగ్ చేయడంతో ఆర్టీసీ బస్సులకు, ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. బస్సులను పాలకుర్తి చౌరస్తాలో ఆపకుండా బస్టాండ్‌కు తీసుకువెళ్లి అక్కడే ప్రయాణికులను దింపాలని, ఆర్టీసీ డ్రైవర్లను ఆదేశించారు. ఆటోలను బస్టాండ్ వద్ద పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేసి నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వ్యాపారస్తులు తమ షాపుల ముందు ఫుట్‌పాత్ లోనే చిరు వ్యాపారస్తులు వ్యాపారం చేసుకునేందుకు నెలకు రూ.3000 నుండి రూ.5000 చొప్పున వసూలు చేస్తున్నారని, అక్రమంగా వసూలు చేసే వ్యాపారస్తులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రయాణికులు బస్‌స్టాప్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ

5

మహబూబాబాద్

సోమవారం జనవరి 20, 2025 www.navatelangana.com



ఉపాధ్యాయుడు సామాజిక ఇంజనీర్

- ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయుడు సామాజిక ఇంజనీర్ అని సమాజ చైతన్యంలో కీలకపాత్ర పోషిస్తారని ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ- 2024 ఉపాధ్యాయుల అవగాహన సదస్సు ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసదస్సులో ప్రధాన వక్తగా ఏపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నరసింహారెడ్డి పాల్గొని ఉపాధ్యాయ ఉద్యమ చరిత్ర- సమకాలిన అంశాలు అనే అంశంపై ప్రసంగించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టిన ఉమ్మడి ఉద్యమాల నిర్మాణంలో ఆనాటి ఏపీటీఎఫ్ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. ఉపాధ్యాయ ఉమ్మడి ఉద్యమ సంస్థ ఫ్యాప్టో చైర్మన్‌గా 14 సంవత్సరాలు ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గా నాయకత్వం వహించి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సామాజిక ఇంజనీర్లని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు సామాజిక సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలన్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో వృత్తిలోకి అడుగుపెట్టిన నూతన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పైన అవగాహన కలిగి ఉండవలసిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీశైలం సోమవారం ఐలయ్య ఎ.సువర్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, టి.రవీందర్, కొండం జనార్ధన్, సబియాభాను, చింత శ్రీలత వివిధ మండలాల బాధ్యులు సారెడ్డి రామలింగారెడ్డి, వీరితో పాటు 150 మందికిపైగా నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా సవార్ లచ్చమ్మ పండుగ..

- పోలీసుల భారీ బందోబస్తు





నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడలోని దళితుల ఆరాధ్య దైవం సవార్ లచ్చమ్మ పండుగను ఆదివారం అత్యంత వైభవంగా జరిపారు. దేవతకు ఏటపోతులను బలిచ్చి ఊరేగింపుతో దళిత కాలనీ పొలిమార చుట్టూ బలి చల్లారు. ఈసందర్భంగా ఎలాంటి గొడవలకు తావు లేకుండా పండుగను ప్రశాంతంగా నిర్వహించడానికి పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. అంతేగాక ఈపండుగకు వివిధ గ్రామాల నుండి వేలాదిగా బంధుమిత్రులు పండుగకు వచ్చినట్లు తెలిపారు. ఈ పండుగ సందర్భంగా చిన్నపిల్లల ఆట వస్తువుల దుకాణాలు ఏర్పాట్లు చేశారు. మరిపెడ అదనపు ఎస్సై సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో భద్రత కల్పించారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది తోపాటు సావర్ లచ్చమ్మ పండుగ నిర్వహణ కమిటీ సభ్యులు ఇద్దయ్య, రామస్వామి, కటయ్య, ఎడెల్లి పరశురాములు, అయినాల పరశురాములు, రవి కిరణ్, గోల్కొండ వెంకన్న, లెజెండ్ పరశురాములు, కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో కరెంట్ కష్టాలు..

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీకాలనీలో సవార్ లచ్చమ్మ పండుగ వాతావరణం వైభవంగా దళితులు నిర్వహిస్తున్నారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే సవార్ లచ్చమ్మ తల్లి పండగ రోజే కరెంట్ కష్టాలు ఉండటంతో విద్యుత్ అధికారులపై వారు మండిపడుతున్నారు. ఉదయం నుండి కరెంటు లేక అవస్థలు పడుతున్నా కాలనీ వాసులు గోడు పట్టించుకోరా అంటూ పలువురు యువకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రతిభా పరీక్షలు విజయవంతం చేయాలి

ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి భయగాని రామ్మోహన్

నవతెలంగాణ -మరిపెడ



ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) మహబూబాబాద్, ఎల్టా తెలంగాణ, ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ భారతి ఫౌండేషన్ సహకారంతో మహబూబాబాద్ జిల్లాలో 8,9 తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల నైపుణ్యాలను మెరుగు పరచడానికి ఆంగ్ల ఒలింపియాడ్, ఎలక్యూషన్ పోటీ పరీక్షలను జనవరి 21న మంగళవారం ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్ మహబూబాబాద్ లో నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి భయగాని రామ్మోహన్ కోరారు. ఆదివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి ఈవెంట్ యొక్క లక్ష్యం ఆంగ్లంలో విద్యార్థుల నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండా భాష, సాహిత్యం సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై లోతైన అవగాహనను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గవర్నమెంట్, ఎయిడెడ్, జిల్లా పరిషత్, మోడల్, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, స్పెషల్ ఆఫీసర్స్, హెడ్ మాస్టర్స్ మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు ఆంగ్ల ఉపాధ్యాయులకు సహకరించి ఆంగ్ల ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలని బయగాని రామ్మోహన్ కోరారు.

మార్చి 10 నుండి 14 వరకు

13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటకోత్సవాలు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలో జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటకోత్సవాలు నిర్వహించబడుతాయని చైతన్య కళా సమాఖ్య అధ్యక్షులు మన్నూరి ఉమా, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణిలు తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో సమాఖ్య కార్యాలయంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ పరిధిలో గల చైతన్య కళా సమాఖ్య స్థాపించి 40 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న లాగే ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని ప్రముఖ రంగస్థలం నాటక సమాజాలను ఆహ్వానిస్తూ 13వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలను తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రంలో మార్చి 10 నుండి 14 వరకు ఐదు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. అంతరించిపోతున్న నాటికలను బ్రతికించేందుకు చైతన్య కళా సమాఖ్య కృషి చేస్తుందన్నారు. సినిమాలు, సోషల్ మీడియా విస్తారంగా విస్తరించిన ఈరోజుల్లో ఈ ప్రాంత ప్రజలు నాటక రంగాన్ని ఆదరిస్తున్నారన్నారు. కలలపై వీరికి ఉన్న మక్కువే దీనికి నిదర్శనమన్నారు. ఈకార్యక్రమంలో సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జినగ సురేందర్‌రెడ్డి, సంస్థ అసోసియేట్ ప్రెసిడెంట్ మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీనివాస్, లేగల వెంకట్‌రెడ్డి, ఇమ్మడి రాంబాబు, జలగం వెంకన్న, కపాల్, మాచర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు, చెప్పులు, కొబ్బరినూనె, సబ్బులు సేఫ్టీ కిట్స్‌ను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, ఫ్లోర్ లీడర్లు చిట్యాల జనార్ధన్, అజయ్ సారధి, కౌన్సిలర్లు దండెబోయిన వెంకన్న, పోతరాజు రాజు, బానోత్ హరిసింగ్, బోనగిరి గంగాధర్ దౌలాగర్ శంకర్, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్, ఖలీల్, భూక్య రవి, శానిటరి ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

- ఎమ్మెల్యే కనకయ్యకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-బయ్యారం:



మండలం కేంద్రంలో శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణం, గిరిజన భవన నిర్మాణానికి స్థలం, నిధులను కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సేవలాల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ ఉద్యోగ సేన, మండల విద్యార్థి విభాగ నాయకుడు రేవంత్‌నాయక్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్‌లు వేల్పుల శ్రీను, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, యువజన నాయకుడు తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా..

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:

ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ కులస్థులకు గతంలో ప్రభుత్వ పథకాలు, రాజ్యాంగ హక్కులు లభించక తీవ్ర వివక్షతలకు గురయ్యారని వారికి న్యాయం చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల గౌడు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈసమ్మేళనంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వం పరిధిలో ఉన్న సంక్షేమ పథకాలను ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గౌడ్‌లకు సైతం వర్తింప చేసేందుకు, మైదాన ప్రాంత గౌడ్‌లకువర్తిస్తున్న అన్ని పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గతంలో ఏజెన్సీ ప్రాంతంలో గీత కార్మికులకు సొసైటీలు ఉండేవని అవి కొన్ని కారణాల వలన రద్దు చేశారని, బీసీ సామాజిక వర్గాల్లో అన్ని కులాలకు సొసైటీలు ఉండగా కేవలం గౌడ కులస్థులకు మాత్రమే సొసైటీలు లేకపోవడం, పునరుద్ధరించకపోవడం సరైంది కాదన్నారు.



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఏజెన్సీ ప్రాంతాల గౌడులు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల గౌడ్ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు గుండ్ల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గౌడలకు తీవ్ర కష్ట నష్టాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు సహజీవనం చేస్తున్న గౌడ్‌లకు ఎస్టీ హోదా రాజ్యాంగం కల్పించినప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ్‌లకు ఎస్టీ హోదా కల్పించడంతో పాటు అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకులు నారాటి వెంకన్న, కొత్త వెంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం, మండల రాజన్న, బసవ వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల వివిధ మండలాల నుంచి సంఘ నాయకులు పాల్గొని సందేశం ఇచ్చారు. ఈకార్యక్రమంలో బత్తిని రామ్మూర్తి, కత్తి రమేష్, మెరుగు వెంకన్న, గండు వెంకన్న, జలగం యాకయ్య, పగడాల శ్రీను, మండ రవి, బసవ శ్రీను, మండ నర్సయ్య, కందాల వీరన్న, కందునూరి నర్సయ్య, యరసంగి వీరవెంకులు, ఆకుల శ్రీను, బసవ వెంకన్న, పొన్నం భాస్కర్, బొలగాని పరదేశి, కారింగుల శ్రీను, కొత్త వినయ్‌బాబు, మాడెం సారయ్య, గండు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'స్థానికం'పై హస్తం ఫోకస్..!

- గ్రామాల్లో పట్టుకు యత్నం..
- పథకాల అమలుపై విస్తృత ప్రచారం..
- త్వరలో గ్రామాల పర్యటన

నవతెలంగాణ-తొర్రూరు





స్థానిక సంస్థల ఎన్నికలను హస్తం పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కొన్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గంలో స్థానిక సమరానికి సన్నద్ధమవుతుంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పైచేయి సాధించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతుంది. ఈమేరకు ఇటీవల పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి దిశా, నిర్దేశం చేశారు. గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలహీనపడింది. ఆపార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానికంగా పాగా వేసేందుకు ప్లాన్ చేస్తుంది. స్థానిక ఎన్నికలను ఫిబ్రవరిలో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు నిర్వహిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై క్యాడర్‌కు అవగాహన కల్పించనున్నారు. ఆతరువాత కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లనున్నారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేస్తూనే గ్రామీణ అభివృద్ధిపై ఫోకస్ చేయనుంది. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీరు, సాగునీరు, పాఠశాలల అభివృద్ధి, గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణం వంటి మౌళిక వసతులపై దృష్టి సారించనున్నారు. ఇందుకు అవసరమైన నిధులను విడుదల చేయాలని ఇప్పటికే స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, వివిధ శాఖల మంత్రులను, హైకమాండ్‌ను కలిసి వినతులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి వచ్చిన ఎన్నికల్లో కొంత పట్టు సాధించినా పూర్తిస్థాయిలో అది లేదు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు ఒక ఎత్తయితే, ఇప్పుడు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి పెద్ద సవాల్‌గా మారనుంది. అందుకే అధిక పంచాయతీలను గెలిపించుకోవాలని భావిస్తుంది. గత పదేండ్ల కాలంలో కాంగ్రెస్ నాయకులు కొంతమంది గెలిచినా పార్టీ అధికారంలో లేకపోవడం వలన టిఆర్ఎస్ ఆధిపత్యం సాధించింది. ఇప్పుడు పార్టీ అధికారంలోకి రావడంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు పోటీ పడుతున్నారు. ఇప్పటికే చాలామంది హస్తం గూటికి చేరుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ రాకపోయినా ఇప్పటినుంచే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై సమాలోచనలు, చర్చలు జరుగుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, గునిగంటి రాజన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న కోరారు. ఆదివారం సీపీఐ(ఎం) పార్టీ రూరల్ మండల కమిటీ సమావేశం చేపూరి గణేష్ అధ్యక్షతన పెరుమళ్ళ జగన్నాథం భవనంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తుందని, వాటిని తిప్పి కొట్టాలన్నారు. మోడీ సర్కార్ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ ఆదానిలకు తొత్తులుగా మారిందన్నారు ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్ గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల బతుకులు దుర్భరస్థితిలోకి నెట్టేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలు కారు చౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతుందని ఆరోపించారు. తెలంగాణలో ప్రజల మధ్య మత విభేదాలు పెంచుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించడంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందని తెలిపారు. ఆర్థిక విధానాలను బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు తేడా లేదన్నారు. ఈ నెల 25 నుండి 28వ తేదీల్లో సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సీపీఐ(ఎం) నాలుగవ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి వెలిశాల సుధాకర్, చేపూరి గణేష్. నాగెల్లి సురేష్‌చంద్ర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలి

- సదస్సులో సీఐటీయూ, రైతు, వ్యకాస సంఘాల నేతల పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా, శ్రామిక వర్గ, వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా ఆఫీసులో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈసదస్సులో వారు మాట్లాడుతూ 1982వ సంవత్సరం జనవరి 19న దేశంలో మొట్టమొదటి సమ్మె జరిగిందని, ఈ సందర్భంగా తమిళనాడు, ఉత్తర ప్రదేశ్‌లలో నిర్వహించిన ప్రదర్శనపై పోలీసులు లాఠీ చార్జీతో పాటు విచక్షణా రహితంగా జరిపిన కాల్పుల్లో 10 మంది నేతలు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ఆనాటి పోరాటంలో కార్మికులు, రైతులు, శ్రామికులు పొందిన అమరత్వపు దినాన్ని ప్రతి సంవత్సరం కార్మిక, కర్షక ఐక్యత దినోత్సవంగా పాటిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం లేబర్ కోడ్‌లు తెచ్చి శ్రమదోపిడికి పాల్పడుతుందని, రైతులకు గిట్టుబాటు ధరలు చెల్లించకుండా రైతాంగాన్ని మోసగించిందని, ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచి బడ్జెట్‌లో నిధులు తగ్గించారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులకు, బడా కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. శ్రామిక వర్గ వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో మరిన్ని ఐక్య పోరాటాలకు కార్మికులు, కర్షకులు సిద్ధం కావాలని కోరారు. ఈసదస్సులో ఆయా సంఘాల జిల్లా నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, జల్లే జయరాజు, తోట శ్రీనివాస్, మార్తినేని పాపారావు, నల్లపు సుధాకర్, బొబ్బల యాకూబ్‌రెడ్డి, రమేష్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, యాకూబ్, బాణాల రాజన్న, వీరభద్రం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు రూ.ఆరువేల పెన్షన్ ఇవ్వాలి

- విప్ రామచంద్రునాయక్‌కు వినతి

నవతెలంగాణ-మరిపెడ



మోటార్ వెహికల్స్, బ్యాటరీ వెహికల్స్ స్కూటీలు మంజూరు చేయాలని, అలాగే వికలాంగులకు పెన్షన్ రూ. 6వేలకు పెంచాలని కోరుతూ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఆయనను మర్యాదపూర్వకంగా దివ్యాంగులు కలిశారు. గత ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బానోతు శివ, ధర్మ నాయక్, నగేష్, లాలు తదితరులు ఉన్నారు.

తూము సుశీలమ్మ కు సీపీఐ(ఎం) నేతల నివాళి

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో అమరజీవి కామ్రేడ్ తూము మల్లన్న మాతృమూర్తి తూము సుశీలమ్మ కు సీపీఐ(ఎం) నేతలు నివాళులర్పించారు. ఆదివారం ఆమె దశదిన కర్మకు హాజరై వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. ఈనివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య, మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, ప్రజా సంఘాల నాయకులు పాల్వాయి రామన్న , మల్లన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గార్ల:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1997-98 బ్యాచ్‌కు చెందిన పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మానవుని జీవితంలో పాఠశాల దశ ఒక కీలక ఘట్టమని, బాల్యంలో పాఠశాలలో చదువుకున్న చదువులు, స్నేహితులు, ఘటనలు చిర స్థాయిగా నిలుస్తాయని చెప్పారు. ఆసంవత్సరంలో చదివిన విద్యార్థులు వివిధ ఉన్నతస్థాయిలో ఉంటూ బిజీగా ఉన్నప్పటికీ ఆత్మీయ కలయికగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో గురువులు జ్యోతి, శారద, రామన్న, ఎస్.వెంకటేశ్వర్లు, అప్పయ్య, పూర్వ విద్యార్థులు కట్టా రమేష్, వధూద్, కొండల్‌రెడ్డి, వెంకట ప్రసాద్,పేమావతి, అరుణ కుమారి, శైలజ, అనిత, భారతి, హరిబాబు, ఉపేందర్, షబ్బీర్, రవి, నరసింహారావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) సంబంధించి ఇంటింటి సర్వే నేపథ్యంలో జిల్లాలోని అధికారులందరూ క్షేత్రస్థాయి పరిశీలనలో నిమగ్నమై ఉన్నందున నేటి (ఈనెల 20న సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలందరూ ఈవిషయాన్ని గమనించగలరని కోరుతూ సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

మిద్దె తోటల సాగు ఆరోగ్యదాయకం

మిద్దె తోటల సాగుతో క్యాన్సర్ నివారణ

ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రస్తుత పరిస్థితులలో పలు రకాల వైరస్‌లు, బ్యాక్టీరియా, తదితర సూక్ష్మజీవులు వలన పలు వ్యాధులు కలుగుతున్నాయని, వీటి బారి నుండి రక్షణ కొరకు పలు రకాల పోషకాలు అయిన విటమిన్స్, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు, మొదలైనవి అవసరమని కనుక ప్రతి రోజు తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మొదలైన వాటితో పాటు ఔషధ మొక్కలు, పూలు తదితర వాటిని ప్రతి ఇంటిలో పెరటి ఆవరణలో, మిద్దెల మీద సాగు చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు. పట్టణాలు, గ్రామాలు పలు ప్రాంతాలు కాంక్రీట్ జంగిల్‌గా మారుతున్నాయి. కనుక ఇంటి ఆవరణలో, మిద్దె మీద కూరగాయలు, ఆకు కూరలు, మునగ, కరివేపాకు, పండ్లు, పూలు, ఔషధ మొక్కలు, తదితర వాటిని పెంచుకోవాలన్నారు. జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న మహబూబాబాద్ జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో ఇంటి యజమానుల మిద్దె తోటల పెంపకాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా బానోతు రామచంద్ర, సునీత, కృష్ణకాలనీ, కంకరబోడు, మహబూబాబాద్ పట్టణం వారు మిద్దె తోటలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తి తో అందరూ ఇంటి ఆవరణలో, మిద్దె తోటలు మీకుటుంబ అవసరాలకు సాగు చేసుకొని మంచి ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి కొరకు క్యాన్సర్ రహిత సమాజం కోసం మిద్దె తోటలు సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు

ఇనుగుర్తి మెపా మండల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఇనుగుర్తి

పల్లె పల్లెకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ సంఘం ద్వారా విద్యా ఉద్యోగ సాధికారత అందించే దిశగా అడుగులు వేస్తుందని మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు, మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం పెద్దమ్మ గుడి ప్రాంగణంలో మెపా ఇనుగుర్తి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా గుండ్లపల్లి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గుండ్రపల్లి రవీందర్, గూండా సునీల్, ఉపాధ్యక్షులుగా మల్లం అజయ్, మల్లం రాజశేఖర్, కోశాధికారిగా లింగాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా లింగాల నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా మాలి రమేష్, చిట్టబోయిన సాయి, మాలి హరీష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా నూనె రాజశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు చిల్లా నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య నియామక ఉత్తర్వులను అందజేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ముదిరాజ్‌ల కుటుంబంలో విద్య, ఉద్యోగం సాధికారక గురించి అవగాహన కల్పించడం మెపా యొక్క లక్ష్యమన్నారు. ఈకార్యక్రమంలో మెపా రాష్ట్ర నాయకులు చిల్లా నిరంజన్, రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకన్న, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



ఇది నిరంతర ప్రక్రియ..
అసత్య ప్రచారాలు నమ్మొద్దు
జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్‌పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. ధరఖాస్తు తప్పిపోతే దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరఖాస్తు చేయని వారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.



దామరకుంటలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాటారం మండలంలోని దామేరకుంట గ్రామంలో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించారు. మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి శిబిరంను ప్రారంభించారు. సుమారు 55మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సుమారు 43మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్, పొనగంటి రవితేజ, మోతి నారాయణ, కోడిపెల్లి సాగర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణకు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

కొన్ని సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలంగా పనిచేస్తూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి కాటారం జెడ్పీటీసీగా ఆంగోత్ సుగుణక్క గెలుపొందారు. తనను నమ్ముకున్న ప్రజలకు విశిష్ట సేవలందిస్తూ ప్రజాసేవలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొంది జననేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో ఆమెను గుర్తించిన మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి తమ్ముడు శీనుబాబు ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఈ సందర్భంగా ఆదివారం కాటారం మండల కేంద్రంలో కాటారం మండల మహిళలు ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

నవతెలంగాణ-మహదేవపూర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన హహారాష్ట్ర సిరివంచ సమీపంలో చింతలపల్లి వద్ద శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రహీం, అమాన్ జాత్రి సిరివంచ ఉరుసు ఉత్సవాలను తిలకించేందుకు వెళ్లి తిరిగి వాహనంపై వస్తున్నారు. ఈక్రమంలో సిరివంచ చింతలపల్లి వద్ద వాహనం అదుపు తప్పి కింద పడగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఇద్దరిని ఎంజీఎంకు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీకి తరలించినట్టు తెలిసింది. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారని బాధిత కుటుంబ సభ్యు లు కన్నీరుమున్నీరయ్యారు.



మానుకోట పాదయాత్రకు...

తరలిన ఉద్యమకారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు టీయూఎఫ్ ఫోరం తలపెట్టిన చలో మానుకోట తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవ పాదయాత్ర కార్యక్రమానికి ఆదివారం మల్హర్‌రావు మండలం నుండి తెలంగాణ ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న వైస్ జగన్ తలపెట్టిన ఓదార్పు యాత్ర కోసం మానుకోటకు వచ్చిన జగన్‌ను తెలంగాణవాదులు అడ్డుకునే ప్రయత్నం చేయగా కాల్పులు జరిపారన్నారు. దీంతో తెలంగాణ వాదులు రాళ్ళ దాడి చేసి ప్రతిఘటించిన పోరాట పటిమను, వారి చైతన్యాన్ని, ఉద్యమ కారుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ మానుకోట రాళ్ళ ను ముద్దాడాలనే రాష్ట్ర కమిటీ పిలుపుతో తరలివెళ్లినట్లు తెలిపారు. ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండి అయ్యుబొద్దీన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, మల్హర్‌రావు మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా, ఉద్యమ కారులు ఆకుల సదానందం, ఎండి అక్రమొద్దీన్, హుస్సేన్ మీయా, బోనగిరి చిన్నన్న, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై సుధాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల



టేకుమట్ల పోలిసు స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్‌ను ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దుగ్యాల రామచంద్రరావు, జిల్లా నాయకులు కూర సురేందర్‌రెడ్డి, ఎడ్ల రాజు, శ్రీపతి రవి, బొడ్డు రాజేందర్, సాద సుదర్శన్, కరట్ల పెల్లి సాయికిరణ్, స్వామి, సునీత రెడ్డి, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' దరఖాస్తుల్లో గందరగోళం

ఇండ్ల నమోదు జాబితాలో పేర్లు మాయం
ఆన్లైన్ తప్పిదంతోనే గల్లంతు !

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న పేదల పేర్లు గల్లంతయ్యాయి. ప్రజాపాలన దరఖాస్తులోనే ఇందిరమ్మ ఇండ్లు కావాల్సిన వారు ఎంపిక చేసుకునే అవకాశం కల్పించారు. దీంతో ప్రజాపాలన కార్యక్రమంలో మండలంలో 7897 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇంటి కోసం 7877మంది దరఖాస్తులు చేసుకున్నారు. కానీ అంత కంటే ఎక్కువ మంది ఇందిరమ్మ ఇల్లు కావాలని ఎంపిక చేసుకున్నారు. ఇలా దాదాపు వంద మందికి పైగా ఇందిరమ్మ ఇల్లు కావాలని ఆప్షను ఎంపిక చేసుకున్న వారి పేర్లు ఆన్లైన్‌లో చూపించకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ చేయించే ప్రక్రియను ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించారు. దీంతో వారు ఒక్కో దరఖాస్తు చొప్పున ధర చెల్లించడంతో వారు ఎక్కువ దరఖాస్తులు ఆన్లైన్ చేయాలనే తొందర పాటుతో పేర్లను తప్పులుగా నమోదు చేశారనే విమర్శలున్నాయి. దీంతో ఇందిరమ్మ ఇంటి కోసం చూస్తున్న పేదల కల కళగానే మిగిలిపోయే అవకాశం లేకపోలేదు.

మళ్లీ దరఖాస్తులు..

ఇందిరమ్మ ఇల్లు కోసం సర్వే నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాము ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసు కున్న జాబితాలో తమ పేర్లు లేవని అనేకమంది ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు వందమంది తమ పేర్లు లేవని ఎంపీడీఓ కార్యాలయ అధికారులకు మళ్లీ దరఖాస్తు చేసుకున్నారు. ఉపాధి, పిల్లల చదువుల కోసం వేలాదిమంది వచ్చి పట్టణాల్లో ఆధార్, రేషన్‌కార్డులు కలిగి ఇక్కడే స్థిరపడ్డారు. ఇలాంటి వారు పదుల సంఖ్యలోనే అద్దె ఇళ్లల్లో నివాసం ఉన్నట్లు అధి కారులు చెబుతున్నారు.

కాళేశ్వరం, మంథని బస్ స్టేషన్ల విస్తరణకు రూ.4.90 కోట్లు

వారికి కృతజ్ఞతలు : మంత్రి దుద్దిళ్ల

నవతెలంగాణ-మహదేవపూర్



ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రతిపాదన మేరకు కాళేశ్వరం నూతన బస్టాండ్ విస్తరణ, నిర్మాణానికి రూ.3.95 కోట్లు, మంథని బస్టాండ్ విస్తరణ పనుల కోసం రూ.95 లక్షలు ఆర్టీసీ కేటాయించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ.3.95కోట్లు కేటాయించాలని, మంథని బస్టాండ్ విస్తరణ ఆధునికంగా మార్చడానికి రూ.95లక్షలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదనలు పంపారు. ఆర్టీసీ బోర్డు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ నిధులు కేటాయిస్తూ అను మతులు జారీ చేశారు. వారికి శ్రీధర్ బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలేశ్వరం, మంథని బ స్టాండ్ విస్తరణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4.90 కోట్లు మంజూరు చేయడంపై మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు ఐటీ మంత్రి డి శ్రీధర్ బాబుకు, ముఖ్యంగా మహదేవపూర్ కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమ నిర్మాణాల అడ్డగింత



నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధి గంగారం క్రాస్ సమీపంలో అసైన్డ్ భూముల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలపై పంచాయతీ అధికారులు కొరడా ఝుళిపించారు. కొంత కాలంగా రేగులగూడెం పంచాయతీ పరిధి అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. దీంతో పలువురు మండల అధికారులకు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ కార్యదర్శి అక్రమ నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు. నిర్మాణాలు నిలిపివేయకపోవడంతో రెండు రోజుల క్రితం ఉన్నతాధికారుల ఆదే శాలతో పంచాయతీ సిబ్బంది పనులను అడ్డుకొని నిర్మాణ సామగ్రిని జీపీ కార్యాలయానికి తరలించారు. కొంత సమయం తర్వాత నిర్మాణదారులు తిరిగి పనులు కొనసాగించారు. దీంతో ఎంపీడీఓ బాబు, ఎంపీఓ వీరస్వామి అక్రమ నిర్మాణాలను నివారించడానికి పంచాయతీ కార్యదర్శులతో ఓ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్యదర్శుల బృందం అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లి పనులను నిలిపివేయాలని సూచించగా పనులను అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శుల బృందంతో నిర్మాణదారులు వాగ్వాదానికి దిగారు. తీవ్రపదజాలంతో దూషించడంతో పాటు పంచాయతీ కార్యదర్శుల విధులకు ఆటంకం కల్గించినట్లు ఎంపీఓ తెలిపారు. సదరు అక్రమ నిర్మాణదారులపై పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం అధికారులు సదరు నిర్మాణాలను నిలిపివేయాలని నిర్మాణ భవనాల ఎదుట హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పా టు చేశారు. కార్మికులు అధికారుల ఆదేశాల మేరకు నిర్మాణ పనులకు రావద్దని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో జీపీ కార్య దర్శులు బీరెల్లి కరుణాకర్, కృష్ణవేణి పాల్గొన్నారు.

కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం

తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య

నవతెలంగాణ-గణపురం



వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని, ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యమవుతానని, ప్రతి ఒక్కరూ సహకరిం చాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యే క పూజలు చేశారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయిలు, కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు వారి సొంత ఖర్చులతో ప్రతిష్ఠించారు, అనం తరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించిన అనంతరం శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అర్చకులు కోటగుళపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించారు.

గాయపడిన విద్యార్థికి చికిత్స..

మానవత్వం చాటుకున్న శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కిషన్‌రావుపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ టోర్నీలో గాయపడిన విద్యార్థి కోట శరన్‌కు ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు ఆదేశాలతో ఆదివారం మంత్రి వ్యక్తిగత సహాయకులు ప్రవీణ్‌కుమార్ భూపాలపల్లి ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం చేయించి మానవత్వం చాటుకున్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబుకు,శ్రీనుబాబుకు యూత్ కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, గడ్డం క్రాంతి, కేశారపు సురేందర్, గుగ్గిళ్ల రాజ్‌కుమార్, మేనం శ్రీనివాస్, క్రీడాకారులు భవే స్‌యాదవ్, మల్లిఖార్జున, తేజోరాం యాదవ్, అభి పత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల సెక్రటరీ మంథని రాజేందర్ ఇటీవల మరణించాడు. ఆయన స్మారకార్థం 5 మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం ఫైనల్స్‌లో 5 మండలాల క్రికెట్ టీమ్స్‌లో కాటారం మండలానికి చెందిన రాక్ స్టార్ టీం మొదటి బహుమతి గెలుచుకుంది. టీంకు బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి బహుమతి అందజేశారు. రెండవ బహుమతి మహాదేవపూర్ మండలం రెబల్ టీం వారు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు మనోజ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ శ్రీధర్, మాజీ అధ్యక్షులు శ్రీమాన్, మహాముత్తారం మండల అధ్యక్షులు పూర్ణచందర్, కొక్కు శ్రీనివాస్, తిరుపతి, ఐలయ్యయాదవ్, అర్జయ్య, గోగుల రాజేష్, బీజేపీ సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో అర్హులుగా ఉన్న ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల లిస్టలలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కులగణన, సోషియా ఎకనమిక్ సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. వాటిలో ఎవరికైనా కార్డులు రాకుంటే గ్రామ సభలలో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందజేస్తామన్నారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. మండలంలోని 18 గ్రామపంచాయితీలలో కుటుంబ ఇంటింటి సర్వేలో రేషన్‌కార్డు లేదని పెట్టుకున్న 728 మందితో కూడిన లిస్టును మూడు రోజులుగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభల్లో అర్జీ పెట్టుకోవచ్చాన్నారు. మండలంలో అర్హులందరికి రేషన్‌కార్డులు అందజేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

21 నుంచి 24వరకు గ్రామసభలు

ఎంపీడీఓ శ్యాం సుందర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 21 నుంచి గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్యాం సుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం సభల నిర్వహణ అన్నారు.

ఉపాధ్యాయుల నిరసన విజయవంతం చేయాలి

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యా సంస్థలలో మతోన్మాద శక్తుల జోక్యాన్ని నిరసిస్తూ నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనను జయప్రదం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్ల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు ఒక ప్రకటనలో కోరారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై అయ్యప్ప మాల ధరించిన మతోన్మాద శక్తులు చేసిన దాడికి వ్యతిరేకంగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, యుటిఎఫ్, టీపిటిఎఫ్, డిటిఎఫ్, పిఆర్‌టియు, బిటిఎఫ్, డిబిఎఫ్, హెచ్‌ఎం అసోసియేషన్, గురుకులాల జేఏసీ, పిడిఎస్యు, పివైఎల్, బాలల హక్కుల సంఘం సమావేశమై చర్చించి తీర్మానించినట్టు చెప్పారు. విద్యాసంస్థలలో మతోన్మాద శక్తుల జోక్యాన్ని వ్యతిరేకించాలన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

పెద్దంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు శాస్త్రాల సుధాకర్ వదిన లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపెల్లి వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లికొండ రాజయ్య మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కుమార్, జిల్లా నాయకులు శ్రీనివాస్, సుధాకర్, సతీష్‌రావు, కుమార్, మొగిలి, యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్, మధుకర్, నానవేణ రాజు, పండుగ అజయ్, కోదారి రాజు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు : జిల్లా కలెక్టర్ దివాకర

నవతెలంగాణ - ములుగు

అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున నేడు సోమవారం నిర్వహించే ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేసినట్టు ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆ దివారం తెలిపారు. జిల్లా ప్రజలందరూ గమనించి అధికారులకు సహకరిం చాలని కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని పేర్కొన్నారు.



ఉపాధ్యాయుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు నూనె రవీందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 1999-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఉపాధ్యాయుడు నూనె రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.1,85,000 ఆర్థిక సహాయం అందించారు. ప్రైవేటు కళాశాలలో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించిన గురువు ఆర్థిక స్థోమతను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి వంతు సహాయం చేయడం పట్ల పలువురు అభినందించారు. వివిధ వృత్తులలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థులు సంఘటితమై వారి వంతు సహాయం అందించడం స్ఫూర్తిదాయకంగా ఉంటుందని కళాశాల కరస్పాండెంట్ సాంబయ్య, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాసం రాజ్ కుమార్, వంగల వేణు. మహమ్మద్ చాంద్ పాష, రఫిక్, సంతోష్, ప్రభాకర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం దుబ్యాల గామనికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి యేసు రత్నం, అలాగే బిళ్ళ కంటి రాజేశ్వరరావు మాతృమూర్తి రమణమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటీసీ పులి తిరపతి రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని అనిత సంపత్‌రావు, పోల్ దాసరి రాజేశం, బిక్కినేని సర్వోత్తమ్ రావు, బిళ్ళకంటి జగపతిరావు, రామ్‌చంద్రరావు, సంఘీ కుమార్, యూత్ నాయకులు ప్రవీణ్‌రావు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని పంభాపూర్‌కు చెందిన ఎల్లబోయిన బిక్షపతి రెండో కుమారుడు పవన్ కళ్యాణ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం బాధిత కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ప్రధాన కార్యదర్శి మడి బిక్షపతి, మాజీ సర్పంచ్‌లు ఇర్ప సునీల్ దొర, నరసింహస్వామి, రాంబాబు, తుర్గ వీరబాబు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. చిన్న వయసులోనే మృతి చెందడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అయిరి ఎమ్మెల్యేకు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్

మహారాష్ట్ర లోని అయిరి ఎమ్మెల్యే మాజీ మంత్రి ధర్మారావు బాబా ఆత్రంను ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు మడే కుమార్ కలిసి సన్మానించారు. వారి వెంట తుడుందెబ్బ కుదురుపల్లి గ్రామ నాయకులు రాజేందర్, అశోక్ నేత, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

అన్వర్ పాషా కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

సింగరేణి ఓసి-త్రీలో ఇటీవల వాల్వో ట్రక్ యాక్సిడెంట్‌లో మృతి చెందిన ట్రక్ డ్రైవర్ అన్వర్ పాషా కుటుంబానికి ఆదివారం మూడు షిఫ్టు ట్రక్ డ్రైవర్లు రూ.86000 సేకరించి మృతుడి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఓసి త్రీ యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య, రవి, దేవేందర్, బాలకృష్ణ, సురేందర్, అశోక్, శశికుమార్, సతీష్, సందీప్, సురేష్ కుమార్‌రెడ్డి, యాకుబ్, ఉపేందర్, దీపక్ పటేల్, తదితరులు పాల్గున్నారు.

మేడారంలో గెస్ట్ హౌస్ నిర్మించాలి

నవతెలంగాణ -తాడ్వాయి



ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసి గిరిజన జాతరైన మేడారం ప్రతి సంవత్సరం జాతరకు వచ్చే మహారాష్ట్ర భక్తులకు గెస్ట్ హౌస్ (సత్రం) నిర్మించాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే ఆత్రం బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం మేడారం వచ్చే మహారాష్ట్ర సందర్శకుల గెస్ట్ హౌస్ కోసం అక్కడ ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కోరారు. మాజీ మంత్రి స్పందించి మహారాష్ట్ర సీఎం పడ్నివిష్ దృష్టికి తీసుకెళ్లి నిధులు వచ్చేలా కృషి చేస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడారం పూజారి సిద్దబోయిన సురేందర్, సీతక్క, యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్, మైపతి సంతోష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
www.navatelangana.com
సోమవారం జనవరి 20, 2025

మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మహనీయుల చరిత్రతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని విద్యార్థి సంఘాలు మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో మొదటి భాగంలో ఉండాలన్నారు. మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువు చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని తెలిపారు. రాష్ట్రంలో మెడికల్ విద్యా వ్యవస్థ పటిష్ట పరచడం కోసం ప్రభుత్వం కృషి చేస్తానని అన్నారు. దానికి విద్యార్థి సంఘాల మద్దతుగా ఉండాలని కోరారు. ఆరోగ్య విషయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోత్ రాజేష్, నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు మణికంఠ, కొటేషన్, హైదరాబాద్ జిల్లా నాయకులు తిరుపతి, రాజు, సురేష్, హరీష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



అన్నారం దర్గాకు బీరువా బహుకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని అన్నారం షరీఫ్ యాకుబ్ షావలి దర్గాకు పర్వతగిరి గ్రామానికి చెందిన అయినవోలు దేవస్థాన డైరెక్టర్ దారం పూర్ణచందర్ కుటుంబ సభ్యులు కొత్త పవన్‌కుమార్ ఆదివారం బీరువాను బహూకరించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ యాకుబ్ షావలి ఆశీస్సులు అందరికీ ఉండాలని, కోరిన మొక్కులు తీర్చే ఈ దర్గాకు చాలా ప్రతిష్ట ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



వివేకానంద పరపతి సంఘం వార్షికోత్సవం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని వివేకానంద పరపతి సంఘం 12వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించారు. పరపతి సంఘం 12సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్, ఉపాధ్యక్షులుగా బైరి అశోక్,ప్రధాన కార్యదర్శిగా జంగప్రసాద్,సహాయ కార్యదర్శిగా వన్నాల రాజశేఖర్, కోశాధికారిగా కూసం ప్రవీణ్, ఆర్గనైజర్‌గా పుల్లూరి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు ముక్కెర సుధాకర్ మాట్లాడుతూ మనపరపతి సంఘం ఉన్నతికి సభ్యుల అవసరానికి పాటుపడతానని, మన సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ఎర్రబెల్లి హరికుమార్, కమిటీ వ్యవస్థాపకులు జంగ వీరమల్లు, సంతోష్, నీరటి ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాకర్స్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వాకర్స్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కులో ఆదివారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు.



ఈ సమావేశంలో ప్రేరణ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యకనిర్వాహ అధ్య క్షులు పెండ్లి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు, రోడ్ల నాణ్యత ప్రమాణాలు లేకపోవడం కూడా ఒక కారణమని అన్నారు. రోడ్ల డ్యామేజ్ అయిన ప్రాంతాల్లో వాకర్స్ మిత్రుల సహకారంతో డివిజన్‌లోని రోడ్లలో చిన్నచిన్న ప్యాచ్‌వర్కులు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యవర్గం, ఏకశిలా పార్కు వాకర్స్ అసోసియేషన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించాలి

పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ

నవతెలంగాణ-వరంగల్



పోలీసులు విధినిర్వహణలో నిజాయితీగా వ్యవహరించాలని పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ అన్నారు. వరంగల్ జిల్లా మామునూరు పోలీసు శిక్షణ కళాశాల క్యాంప్‌లో ఆదివారం 827మంది పోలీసు కానిస్టేబుళ్ళ 6వారాల పీపీటీ బ్యాచ్ శిక్షణ ముగింపు వేడుకను నిర్వహించారు. అనంతరం పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ పూజ మాట్లాడుతూ శిక్షనార్థులను ఉద్దేశించి, హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ కొరకు ఇచ్చినటువంటి శిక్షణ ద్వారా ప్రజలకు, ముఖ్యంగా పోలీసుస్టేషన్‌కు వచ్చినటు వంటి వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.శాంతి భద్రతలను పరిరక్షించి పోలీసు శాఖకు మంచిపేరు, ప్రతిష్ఠతను పెంపొందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమేష్, వేంకటేశ్వరరావు, రవీందర్, పాండు నాయక్, భిక్షపతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్, ఆర్ఐ చంద్రశేఖర్, మహేష్, నవీన్,పీఆర్ఓ రామాచారి పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించడానికే సర్వేలు

డీపీఓ కల్పన

నవతెలంగాణ-పర్వతగిరి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత పథకాల అమలు కోసం అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించడానికే సర్వేలు చేపట్టిందని డీపీఓ కల్పన తెలిపారు.మండలంలోని దౌలత్‌నగర్ గ్రామంలో ఆదివారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు తదితర సర్వేలు జరుగుతున్న తీరును మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన సందర్శించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి పలు సూచనలు చేశారు. అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందేలా పకడ్బందీగా ఎలాంటి తప్పులకు తావు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాలోతు శంకర్‌నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్,రెవెన్యూ ఆర్ఐ కస్నానాయక్, ఏఈఓ స్రవంతి, పంచాయతీ కార్యదర్శి విక్రమ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తీర్చాలని అంబేద్కర్ సంఘం వినతి

నవతెలంగాణ-వర్ధన్నపేట



నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పలు విషయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్ధన్నపేటలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఇంటిగ్రేట్ మార్కెట్ కాంప్లెక్స్ పనులు నిలిచిపోయాయని, పట్టణ కేంద్రంలోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణం చేపట్టాలని, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి అనుభవజ్ఞులైన సీనియర్ వైద్యాధికారిని సూపరిండెంట్‌గా నియమింపచేయాలన్నారు. వర్ధన్నపేటను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, వర్ధన్నపేటకు మరో ఎస్బిఐ బ్యాంకు బ్రాంచిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు కంజర్ల మహేష్, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, టిఎఎస్ జిల్లా కన్వీనర్ తాటికాయల వివేక్, నాయకులు కంజర్ల రాజు, బొక్కల గణేష్, మంజునాథ్, రమేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

చిమ్మ చీకట్లో శివాలయం

విద్యుత్ దీపాలేక భక్తుల ఇబ్బందులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

నిత్యం భక్తుల రద్దీతో ఉంటున్న శివాలయం రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు లెక్ చిమ్మ చీకట్లో వెలవెలబోతుంది. వర్ధన్నపేట పక్కనే ఆకేరు వాగు ఒడ్డున రాజరాజేశ్వర ఆలయం ఖమ్మం-వరంగల్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ ఆలయంను నిత్యం భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు లేక వివిధ కారణాలతో రాత్రి వేళల్లో ఆలయానికి వచ్చే భక్తులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భక్తులకు వెలుగునిచ్చే భగవంతుడి ఆలయాన్ని చీకట్లో ఉండడం ఏమిటని భక్తులు పలువురు బాటసారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూజారులు, సిబ్బంది ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. భక్తుల కానుకలు దాతల సహకారంతో ఆలయం దినదిన అభివీద్ధి చెందుతున్నప్పటికీ ఆలయానికి తగిన సౌకర్యాలు మాత్రం జరగడంలేదని ఇప్పటికైనా ఆలయానికి అన్ని సౌకర్యాలు కల్పించి నిత్యం విద్యుత్ కాంతులతో ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని భక్తులు గ్రామస్తులు కోరుతున్నారు.



గోవిందు నరేష్ డాక్టర్‌రేట్

నవతెలంగాణ-దామెర

మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన గోవిందు నరేష్ మాదిగకు ఉస్మానియా యూనివర్సిటీ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ నుండి పీహెచ్‌డి డాక్టరేట్ పట్టా పొందారు. రిటైర్డ్ ప్రొఫెసర్ ఏకే వాసుదేవా చారి పర్యవేక్షణలో, ఏ స్పెషల్ ఫోకస్ ఆన్ ఎస్సీ ఉమెన్ ఏకే స్టడీ, అనే అంశం మీద పరిశోధన గ్రంథం సమర్పించినందుకుగాను గోవింద్ నరేష్ కి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్‌రేట్ ప్రకటించింది. ఈయన మందకృష్ణ మాదిగ నేతత్వంలో నడుస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి రాష్ట్ర అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు.ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించి ఒక వైపు చదువులో మరోవైపు ఉద్యమంలో కొనసాగడానికి స్ఫూర్తినిచ్చిన మందకృష్ణ మాదిగకు పీహెచ్‌డి పరిశోధన పూర్తి చేయడానికి సహకరించిన ప్రొఫెసర్ వాసుదేవాచారికి, ఇతర ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



నేడు హన్మకొండలో మందకష్ణ సభ

నవతెలంగాణ-వర్ధన్నపేట

మందకష్ణ మాదిగ నాయకత్వంలో ఏబిసిడి వర్గీకరణకై లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఉన్నందున సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బిర్రు మహేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం అంబేద్కర్ నగర్ గ్రామంలో ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్ లో జరుగు సభ విజయవంతం చేయాలని గ్రామంలో మాదిగ పురవీధులలో దండోర దరువులు వేశారు. ఈ నెల 20న వేయి స్తంభాల గుడి వద్ద మందకృష్ణమాదిగ సభ ఉందని చెప్పారు.ఈ కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం | జనవరి 20 2025 | www.navatelangana.com

మైనర్‌కు వాహనం ఇచ్చిన తండ్రిపై కేసు నమోదు

ఎస్సై ఉపేందర్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో ఒక వ్యక్తి మరణానికి కారణమై మైనర్ బాలుడికి వాహనం నడిపిన మైనర్ బాలుడిపై, అతనికి వాహనం ఇచ్చిన అతని తండ్రిపై కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎస్సై ఉపేందర్ ఆదివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 17న సాయంత్రం సుమారు 6 గంటలకు తొర్రూర్ పట్టణానికి చెందిన రేవూరి నరసయ్య(72) అను అతను తన స్కూటీపై తన ఇంటి నుండి రోడ్డుపైకి ఎక్కి వెళ్తున్న క్రమంలో తొర్రూర్ నుండి అంబేద్కర్ సెంటర్ వైపు వెళుతున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ వాహనం నడిపే మైనర్ బాలుడు నారబోయిన వేణు(16) అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఢీకొట్టగా సదరు రేవూరి నర్సయ్య తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ యశోద హస్పిటల్ హైదరాబాద్ నందు ఈనెల 18 అర్ధరాత్రి చనిపోయాడని తెలిపారు. ఈ సంఘటనలో మైనర్ డ్రైవర్ అయిన వేణుపై అలాగే అతనికి బైక్ ఇచ్చినటువంటి తండ్రి నారబోయిన వెంకన్నలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

కనీస మద్దతుధర చట్టం చేసి దేశ రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టం చేయాలని, కార్పొరేటర్లకు దేశ వ్యవసాయరంగాన్ని అప్పజెప్పి రైతు వ్యతిరేక విధానాలను మోదీ ప్రభుత్వం ఉపసంహరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకేఎంఎస్) జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రెండు ఏఐకేఎంఎస్ విలీన సభలో భాగంగా కోర్టు వద్ద నుండి హాల్ వరకు ఎర్రజెండాలు చేత బూని, అరుణోదయ కళాకారుల డప్పు ప్రదర్శనలతో ఉత్సాహంగా జరిగింది. అనంతరం ఏఐకేఎంఎస్ జెండాను రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు ఎగుర వేశారు. మాధవన్న హాల్‌లో వి కోటేశ్వర్‌రావు, భిక్షపతి అధ్యక్షతన జరిగిన విలీన సభలో వెంకట్రామయ్య మాట్లాడారు. దేశ వ్యాప్తంగా రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకొని అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.కనీసం పెట్టిన పెట్టుబడులు రాక, ధర గిట్టుబాటు కాక రైతాంగం దిక్కుతోచని స్థితిలో చిక్కుకొని ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని పట్టించుకోకుండా, మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి చట్టాలు మారుస్తున్నదని, .కనీస మద్దతు ధర చట్టం చేయాలని, దేశ రైతాంగం సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో పోరాడుతుంటే, తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఉద్యమాన్ని ఐక్యత ద్వారానే సాధిస్తామని, పోరాటాన్ని ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ముక్తి సత్యం, రాజు, జడ సత్యనారాయణ, సహాయ కార్యదర్శులు డేవిడ్ కుమార్, లాల్‌కుమార్, భూమన్న కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల జానెడు కడుపు నింపండి

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నర్సయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్



పట్టణాలను సుందరంగా మార్చుతున్న మున్సిపల్ కార్మికులకు పాలకులు సన్మానాలు చేయడం, సలా మ్‌లు కొట్టడం కాదు వాళ్ల కుటుంబాన్ని పోషించు కోవడానికి కనీస వేతనం అమలు చేయాలని ఇల్లందు మాజీ మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు గుమ్మడి నర్సయ్య ప్రభుత్వానికి హితవు పలికారు. తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (రిజిస్టర్ నెం హెచ్-96 అనుబంధం టీయూసీఐ) రాష్ట్ర రెండవ మహాసభలు ఆదివారం నిర్వహించారు. అంతకు ముందు కూరగాయల కేంద్రం నుండి ఎమ్మార్వో ఆఫీస్ నెహ్రూ సెంటర్ ప్రభుత్వ హాస్పిటల్ సెంటర్ మార్కెట్ నుండి పేరాల కట్టయ్య భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.రామయ్య సంస్థ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభకు జి.రామయ్య అధ్యక్షత వహించగా గుమ్మడి నర్సయ్య ఇల్లందు మాజీ ఎమ్మెల్యే ప్రారంభోపన్యాసం చేశారు. వక్తలుగా టీయూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు వి.క్రిష్ణ, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సూర్యం, తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రవీణ్ ప్రసంగించారు. అనంతరం గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రాజకీయ నాయకులు కార్మికులను ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారని, కార్మికులను మనుషులుగా చూసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈనెల 19న ఆదివారం మహబూబాబాద్‌లో జరిగే మున్సిపల్ రెండో మహాసభ పేరాల కట్టయ్య భవన్ లో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈటీయూసీఐ రాష్ట్ర నాయకులు కిరణ్, యాకుబ్ షావలి, మల్లేశం, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి, ప్రధాన కార్యదర్శి బిక్షంలతి సూర్యంతో పాటు యూనియన్ నాయకులు నారాయణ, కిరణ్, మహేందర్ గురువయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, కుమార్, యాదమ్మ, భూలక్ష్మి నాగమ్మ, తదితరులు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 మున్సిపాలిటీ ప్రతినిధులు హాజరయ్యారు..

చలికాలం.. జరభద్రం..

పడిపోతున్న ఉష్ణోగ్రతలు
ఇండ్లకే పరిమితమవుతున్న ప్రజలు
ఇబ్బందుల్లో చిన్నారులు, వృద్ధులు
అప్రమత్తంగా లేకుంటే అనర్థాలే

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌లో ప్రజలు చలికి గజగజ వనికి పోతున్నారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు స్వల్పంగా నమోదు కావడంతో చలి తీవ్రత పెరుగుతుంది. పొగ మంచు కురుస్తోంది. డివిజన్‌లో భిన్న వాతావరణం నెలకొంది. వానాకాలంలో వర్షాలు, వేసవిలో ఎండలు, శీతాకాలంలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం చల్లటి గాలులు వీస్తుండడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. అత్యవసరమైతే స్వెటర్లు, ఇతర రక్షణ కవచాలు ధరించి బయటకు వెళుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో గ్రామాల్లో చలిమంటలు వేసుకుంటున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చలి కారణంగా పంటల ఎదుగుదల లోపిస్తుండగా, పశువులు కూడా ఇబ్బందులు పడుతున్నాయి. చలికాలంలో తీసుకునే జాగ్రత్తలపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

పంటల్లో ఎదుగుదల లోపం

అజ్మీరా భాస్కర్, మండల వ్యవసాయ అధికారి



చలి తీవ్రత వలన పంటల ఎదుగుదల లోపిస్తుంది. నేల నుంచి పోషకాలు మొక్కలు తీసు కోలేని పరిస్థితి ఉంటుంది. దీంతో మొక్కల ఆకులు ఎండు భారీ ఎదుగుదల నిలిచి పోతుంది. శనిగ, మొక్కజొన్న, గోధుమ, పెసర, వరి, జొన్న తదితర పంటలకు నీటిలో కరిగే ఎరువు వేసుకోవాలి. సూక్ష్మ ధాతులు స్ప్రే చేయాలి. జింక్ ఇనుము బోరాన్ లోపాలు వస్తే నివారణకు ఫార్ములా 4, ఫార్ములా 6, ఆగ్రోమిన్ మొక్కల ఎదుగుదలను బట్టి 350 నుంచి 500 గ్రాములు వరకు పిచికారి చేయాలి.

అప్రమత్తంగా ఉండాలి

డాక్టర్ జ్వలిత, మెడికల్ ఆఫీసర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



శీతాకాలంలో పిల్లలు, వృద్ధులు, గర్భిణీల పట్ల జాగ్రత్త వహించాలి. ఆరు నెలల్లోపు చిన్నారులకు రెండు మూడు రోజులకు ఒకసారి స్నానం చేయించాలి. స్వెటర్లు, చేతికి గ్లౌజులు, తలకు టోపీ ధరించాలి. వృద్ధులు, గర్భిణీలు ఉదయం పూట వాకింగ్ చేయకుండా ఇంట్లోనే ఉండడం మంచిది. జలుబు, దగ్గు ఉన్నవారు గోరువెచ్చని నీరు తాగాలి. యాంటీబయాటిక్ మందులు వాడకూడదు. అవసరమైతే వైద్యుల సూచనల మేరకు వినియోగించాలి. అస్తమా, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలి.

పశువులకు టీకాలు వేయించాలి

డాక్టర్ మాధవీ, మండల పశువైద్యాధికారి



చలి తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా పశువులను కొట్టాలో ఉంచాలి. చలి కారణంగా పాల దిగుబడి తగ్గుతుంది. పశువులకు వెచ్చదనం కోసం చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం కుక్కలకు సంబంధించి క్రాప్ సీజన్. ఎల్లీ వ్యాప్తి చెందుతుంది. కోళ్లకు కుక్కెర వ్యాధి వస్తుంది. టీకాలు వేయించాలి.

పరికరాలతో జాగ్రత్త

సంధ్యాల శ్రీకాంత్, సెల్‌ఫోన్ మెకానిక్



చలి ప్రభావం ఎలక్ట్రానిక్ పరికరాలపై పడుతుంది. సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ వినియోగంలో కనీస జాగ్రత్తలు తప్పనిసరి. నిర్లక్ష్యం చేస్తే అవి సరిగా పనిచేయవు. సెల్ చార్జింగ్ 10 శాతానికి పడిపోతే వెంటనే చార్జింగ్ పెట్టుకోవాలి. చార్జింగ్ పెట్టుకునే అవకాశం లేకుంటే స్విచ్ ఆఫ్ చేయాలి. సెల్ రీచార్జింగ్ 100 శాతం కాగానే వెంటనే రిమూవ్ చేయాలి. రాత్రిపూట చార్జింగ్ పెట్టి నిద్రపోతే బ్యాటరీ వేడికి చిప్ ఓవర్ హీట్ తో డిఫాల్ట్ అవుతుంది. సెల్ పేలిపోయే ప్రమాదం కూడా ఉంది.

ఓ యువత మేలుకో.. నీ రాజ్యం ఎలుకో..!

వరిపల్లి అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు సోషల్ జస్టిస్ పార్టీ

నవతెలంగాణ-నెల్లికుదురు



యువత మేలుకో నీ రాజ్యం ఏలుకో అని తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షుడు సోషల్ జస్టిస్ పార్టీ నాయకుడు వారిపల్లి అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో ఉన్న యువత రాజకీయాల్లోకి రావాల్సిన సమయం ఆసన్నమైందని, మనం గతంలో చూసుకుంటే స్థానిక రాజకీయాల్లో యువత భాగస్వామ్యం చాలా తక్కువగా ఉందన్నారు. యువత భాగస్వామ్యంలో తక్కువగా ఉండడం వల్ల అంత అభివృద్ధి గ్రామాలలో జరగ లేదన్నారు. ఇప్పుడు యువత రాజకీయాలకు వస్తే గ్రామాల్లో సరైన మార్గదర్శకత్వం, పారదర్శకత, అభివృద్ధికి దారితీస్తుందన్నారు. గ్రామాల్లో యువత రాజకీయాల్లోకి వస్తే యువత సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక ఆలోచనలు, సమకాలీన సమస్యలపై అవగాహనతో కూడిన తాజా విజన్ అందిస్తారన్నారు. అందరం కలిసి గ్రామాభివృద్ధికి పునాది వేయాలన్న సంకల్పంతో ముందుకు రావాలని తెలిపారు.

వడ్ల బస్తాల దొంగలు అరెస్ట్.

11 కేసులలో 359 వడ్ల బస్తాలు స్వాధీనం

నవతెలంగాణ-నెల్లికుదురు

వడ్ల బస్తాల దొంగ తనాలకు పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపారు ఆదివారం ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మేచరాజుపల్లి వద్ద నెల్లికుదుర్ ఎస్సై రమేష్‌బాబు తన సిబ్బంది తో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఒక అశోక్ లేలాండ్ వెహికల్ వేగంగా అనుమానస్పదంగా వెళ్తుంటే వాహనాన్ని ఆపి తనిఖీ చేసి విచారించగా 50 వడ్ల బస్తాలు ఉన్నాయని, ఇవి ఎక్కడివి అని అడగగా డ్రైవర్ పేరు హలావత్ సాగర్, కొత్తూరు జీపీ రాపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్ లో రాము, నెహ్రూ అనే వ్యక్తులకు అమ్ముతున్నట్లు చెప్పారు. వారిని పూర్తిగా విచారించగా మహబూబాబాద్ జిల్లా లో మేచరాజుపల్లి - 50, తొర్రూర్-30, పూసపల్లి -30, ఇనుగుర్తి -20 బస్తాలు మొత్తం 4 దొంగతనాలు, వరంగల్ రాపర్తిలో 104 బస్తాలు, నెక్కొండ లో 75, పర్వతగిరి లో 30 మొత్తంగా 359 బస్తాలు కేసముద్రం లో స్వాధీనం చేసుకొని 8 మందిపై కేసు నమోదు చేశారు.